

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 10, మార్చి 2026 | 16 పేజీలు




సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కొత్త పథకాన్ని, రాహుల్ బంధు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథకాన్ని రైతులకు ఇచ్చే రైతు బంధు నిధులతో మొదలుపెట్టాడని, సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన ఈ కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువచ్చారని రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ విమర్శలు చేశారు. రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతు బంధు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే... రేవంత్ రెడ్డి రైతు బంధును ఎగగొడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు.

- ఇప్పటికే నాలుగు సార్లు రైతుబంధును ఎగగొట్టారు
- రైతుబంధు నిధులను రాహుల్ బంధు పథకానికి పంపిస్తున్నారు..
- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకుంటున్నాడు
- ఆరు గ్యారంటీల అమలుకు చట్టబద్ధత కోసం
- ఈ సమావేశాల్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన కౌన్సిల్లర్లకు ఆత్మీయ సన్మానం

2లో

## రైతు బంధు కాదు..
# రాహుల్ బంధు పథకం



# తొట్టిల్లో నీళ్లు నింపితే ఒట్టు..!

మూగజీవులకు దాహార్తి తీరేనా

జంతువులకు తాగునీటికి తండ్లాట..

తాగునీరు ఏర్పాటు చేయని అటవీ అధికారులు

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మండుతున్న ఎండలతో మానవాళి సతమతమవుతుంటే, అటవీ ప్రాంతాల్లో మూగజీవుల పరిస్థితి దారుణంగా తయారైంది. నిత్యం ఎండ తీవ్రత పెరుగుతుండడంతో చిన్నపాటి కుంటలు, నీటి చల్మలు పూర్తిగా ఎండి పోవడంతో, అటవీ జంతువులకు తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. దాహార్తి తీర్చుకునేందుకు గ్రామాల పొలిమేర లోని పొలాల వద్దకు అటవీ జంతువులు పరుగులు పెడుతున్నాయి.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్‌గా నిలవాలి

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నవాబుపేట గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



చిగురుమామిడి, ప్రభాత వార్త :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశు భ్రతతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం నవాబుపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్ర మాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాతో కలిసి ప్రారంభించారు.



2లో

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది...

మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో 590 మంది లబ్ధిదారులకు కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.




2లో

## సుల్తానాబాద్‌లో సీఎంఆర్ బియ్యం కుంభకోణం..

మిల్లుయజమానుల అరెస్ట్.. రూ.19.89 కోట్ల విలువైన బియ్యం మాయం.. సుల్తానాబాద్ ప్రాంత మిల్లర్లలో ఆందోళన

### రైతు బంధు కాదు..

# రాహుల్ బంధు పథకం

ఇప్పటికే నాలుగు సార్లు రైతుబంధును ఎగగోట్టారు

రైతుబంధు నిధులను రాహుల్ బంధు పథకానికి పంపిస్తున్నారు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సీటును కాపాడుకుంటున్నాడు

ఆరు గ్యారంటీల అమలుకు చట్టబద్ధత కోసం ఈ సమావేశాల్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతాం

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం

**సిరిసిల్ల బ్యూరో,** ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కొత్త పథకాన్ని, **రాహుల్ బంధు** అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథకాన్ని రైతులకు ఇచ్చే రైతు బంధు నిధులతో మొదలుపెట్టాడని, సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన ఈ కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువచ్చారని రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ విమర్శలు చేశారు. రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతు బంధు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే... రేవంత్ రెడ్డి రైతు బంధును ఎగగొడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటికే మూడుసార్లు రైతు బంధును ఎగగొట్టిన రేవంత్ రెడ్డి, ఈసారి కూడా రైతు బంధును ఎగగొట్టాడని మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సీటును కాపాడుకుంటున్నాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తన సీఎం పీఠం కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు రాహుల్ గాంధీకి ఆయన కుటుంబానికి అడ్డగోలుగా డబ్బులు పంపుతున్నారని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతూ ఉన్నారని, అందుకే రాహుల్ కి చెల్లించాల్సిన కప్పం గురించి పేదల భూములు గుంజుకొని, పేదల ఇల్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం

# తొట్టిల్లో నీళ్లు నింపితే ఒట్టు..!

మూగజీవులకు దాహార్తి తీరేనా

అటవీ ప్రాంతంలో జంతువులకు తాగునీటికి తండ్లాట

తాగునీరు ఏర్పాటు చేయని అటవీ అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండుతున్న ఎండలతో మానవాళి సతమతమవుతుంటే, అటవీ ప్రాంతాల్లో మూగజీవుల పరిస్థితి దారుణంగా తయారైంది. నిత్యం ఎండ తీవ్రత పెరుగుతుండడంతో చిన్నపాటి కుంటలు, నీటి చల్మలు పూర్తిగా ఎండిపోవడంతో, అటవీ జంతువులకు తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. దాహార్తి తీర్చుకునేందుకు గ్రామాల పొలిమేరలోని పొలాల వద్దకు అటవీ జంతువులు పరుగులు పెడుతున్నాయి. వాటి వాటిని చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అటవీ ప్రాంతంలో జంతువులకు తాగునీటి ఎద్దడి తీర్చేందుకు నీటి తొట్టిలను ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులు, అందులో నీళ్లు నింపడం మరిచిపోయారు. వేసవి కాలం ప్రారంభంలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో అడవి జంతు వులు దాహార్తి తీర్చుకోవడానికి అవస్థలు పడుతున్నాయి. మండలంలోని మరిమడ్ల, వట్టిమల్ల, బావుసాయిపేట, నిమ్మ పల్లి, ఎగ్లాస్పూరు, శివంగల పల్లి, కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం గ్రామాలు అడవి ప్రాంతాలు కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో వేసవికాలంలో అడవి జంతువులకు దాహార్తీ తీర్చేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో నీళ్లతొట్టిలను ఏర్పాటు చేశారు. అడవి

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

# రోల్ మోడల్‌గా నిలవాలి

మొదటిపేజీ తరువాయి

పాఠశాలలో హాజరు శాతం పెంచాలని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గ్రామస్తులు అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు. నవాబుపేట గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతామనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో గ్రామస్తులంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి ప్రతి ఒక్కరూ తెలంగాణకు వచ్చి 100 రోజుల్లోనే తాము ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి.. అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టంను ఈ సమావేశాల్లో ప్రస్తావిస్తామన్నారు. అందుకే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి, బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టి ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు హామీలు అమలు చేసేలా ప్రయత్నం చేస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని, ఎందుకంటే తమ సొంత నాయకుడు రాహుల్ గాంధీ చెప్పిన మాటనే తాము అసెంబ్లీలో చెప్తామన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా తమ పార్టీ నేతలు అంతా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈరోజు సిరిసిల్లలో జరిగిన నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ ఛైర్పర్సన్ జిందం కళా తదితరులు పాల్గొన్నారు.

జంతు సంచారం ఎక్కువ ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ఆ పరిసరాల్లో నీటి తొట్టిలను ఏర్పాటు చేశారు. కానీ మరిమడ్ల అటవీ ప్రాంతంలోని మానాల రోడ్డుకు వెళ్లే జటిమే జల్మా ప్రాంతంలో ఉన్న నీటి తొట్టిల్లో నీళ్ల లేక నిరుపయోగంగా మారాయి. అటవీ సంపదను ఎలాగూ కాపాడలేని అధికారు లు, కనీసం అటవీ జంతువులకైన దాహార్తి తీర్చేందుకు తొట్టిలలో నీటిని నింపాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి జంతువులకు దాహార్తి తీర్చేందుకు నీటిని తొట్టిలలో నింపాలని కోరుతున్నారు. మూగజీవుల కోసం నీళ్ల నింపండి కుమ్మరి దిలీప్, మరిమడ్ల రోజురోజుకు ఎండలు మండుతుండగా అడవి లో జీవించే జంతువులు నోరు ఎండిపోతోంది. ఎండాకాలం వచ్చిన అటవీ అధికారులు అడవిలో ఉన్న నీళ్లతోటీలు నింపడం లేదు. వెంటనే వాటిని నీళ్లతో నింపి జంతువుల దాహార్తి తీర్చాలి.



మాట్లాడుతూ సంబంధిత అధికారులు పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలనీ, తద్వారా పశువుల్లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పాటుపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం నవాబ్ పేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా పశు వైద్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిపిఓ జగదీశ్వర్, డిఆర్డి ఓ శ్రీధర్, ఆర్డిఓ మహేశ్వర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్థానిక తహసిల్దారు రమేష్, గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, పలువురు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం

# ప్రభుత్వం కృషి చేస్తుంది...

మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త.** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో 590 మంది లబ్ధిదారులకు కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులకు 15 మందికి ఎక్స్ గ్రేషియో ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, మహిళలు ఆర్థికంగా బలపడేలా స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలు ఆర్చికంగా అభివృద్ధి చెందితే సమాజం బాగుపడుతుందని అన్నారు. అలాగే ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి దురదృష్టవశాత్తు మరణించిన బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గల్ఫ్ మృతుల కుటుంబానికి ఒక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.అలాగే జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా మైనారిటీ అధికారి చిత్తు, మున్సిపల్ ఛైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చిలుముల లావణ్య, తహశీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో సీఎంఆర్ బియ్యం కుంభకోణం..

మిల్లు యజమానుల అరెస్ట్

రూ.19.89 కోట్ల విలువైన బియ్యం మాయం

సుల్తానాబాద్ ప్రాంత మిల్లర్లలో ఆందోళన

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి పరిధిలోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) వ్యవహారంలో అక్రమాలు వెలుగులోకి రావడంతో మిల్లు యజమానులైన దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సరఫరా చేయకుండా మార్కెట్‌లో విక్రయించి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసినట్లు అధికారులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. ప్రభుత్వం 202324 రబీ సీజన్‌కు సంబంధించి సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌కు ధాన్యాన్ని అందజేసింది. ఆ ధాన్యాన్ని బియ్యంగా మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. అయితే మిల్లు యజమానులు ధాన్యాన్ని మార్కెట్‌లో విక్రయించి ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు.మొత్తం 6165.35 మెట్రిక్ టన్నుల బియ్యం, మార్కెట్ విలువ ప్రకారం రూ.19.89 కోట్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నట్లు తేలింది.ఈ మేరకు పౌరసరఫరా సంస్థ జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ రెడ్డి ఫిర్యాదు చేయగా, పోలీసులు కరీంనగర్‌కు చెందిన బండారు మారుతి అతని భార్య శారదపై కేసులు నమోదు చేశారు. బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో వారిని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.ఈ ఘటనతో సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లర్లలో ఆందోళన నెలకొంది. సీఎంఆర్ బియ్యం సరఫరాలో లోపాలు ఉన్న మిల్లర్లపై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.



## డిజిటల్ వలలో చిక్కకండి

సైబర్ క్రైమ్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి హెచ్చరిక

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం సైబర్ క్రైమ్ పోలీసులు కళాశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, సింగరేణి మెడికల్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి సైబర్ క్రైమ్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ, "సాంకేతికత పెరిగినట్టే, నేరగాళ్ల పద్ధతులు కూడా మారుతున్నాయి. డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టడం, ట్రేడింగ్ యాప్స్ ద్వారా ఆశ చూపడం నేటి సైబర్ మాయగాళ్ల ప్రధాన వ్యూహం. మహిళలు, విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ స్వీకరించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే సైబర్ మోసాలను అడ్డుకోగలమని డీఎస్పీ స్పష్టం చేశారు. "సులభంగా డబ్బు వస్తుందని, ఓటీపీ అడిగారని చెప్పగానే అపరిచిత యాప్స్‌లో పెట్టుబడులు పెట్టడం, వివరాలు పంచుకోవడం చేయకండి. ఫెడెక్స్ కొరియర్, ఓఎల్ఎక్స్ మోసాలు మరియు



మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన హెచ్చరించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ ఆదేశాలు, సీపీ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్' అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు జె. కృష్ణమూర్తి, నాగపూరి శ్రీనివాస్‌చ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



### ప్రేమ వేధింపులతో బాలిక ఆత్మహత్యకు కారణమైన

## యువకుడికి పోక్సో కేసులో 13 ఏళ్ల జైలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో ఒక మైనర్ బాలికను తీవ్రంగా వేధించి, ఆమె బలవన్మరణానికి కారణమైన కిరాతకుడికి కోర్టు కఠిన శిక్షను ఖరారు చేసింది. 2018లో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన ఈ విషాద ఘటనలో, నిందితుడు మంథని కిరణ్ అలియాస్ నికిల్ (24)కు పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు 13 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. నిందితుడి నేరాన్ని నిర్ధారించిన న్యాయమూర్తి ఎస్. స్వప్న రాణి, శిక్షతో పాటు 13 వేల రూపాయల జరిమానాను కూడా విధించారు. బాధితురాలి కుటుంబానికి భరోసా కల్పిస్తూ, వారికి 2 లక్షల రూపాయల పరిహారాన్ని అందజేయాలని ఆదేశిస్తూ వెలువరించిన ఈ తీర్పు ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంథని మండలం ఖమ్మంపల్లికి చెందిన కిరణ్, బాధితురాలిని నిరంతరం వేధింపులకు గురిచేస్తూ.. ప్రేమించాలనీ, పెళ్లి చేసుకోవాలనీ తీవ్ర ఒత్తిడి చేశాడు. నిందితుడి వేధింపులను తట్టుకోలేక, ఆ బాలిక మనస్తాపంతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకుంది. పోలీసులు ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నాటి ఎస్‌హెచ్ఓ ఎం. వెంకటేశ్వర్లు, సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితుడిని కటకటాల్లోకి పంపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన దొంకేన రవీందర్, నేరస్థుడికి శిక్ష పడేలా పకడ్బందీ సాక్ష్యాధారాలను కోర్టు ముందుంచారు. డీసీపీ బి. రాంరెడ్డి, ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఏ. ఇంద్రసేన రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్, హెచ్‌సీ పి. కోటేశ్వర రావుల సమిష్టి కృషిని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, వేధింపులకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక అని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## అక్రమంగా పట్టాలు చేయించుకుని ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారు

కలెక్టర్‌కు దళిత నాయకుడి ఫిర్యాదు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం పోతారం గ్రామంలోని ప్రభుత్వ అసైన్మెంట్ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టాలు చేయించుకుని, ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారని మంథని డివిజన్ దళిత నాయకుడు ఉట్ల శ్రీను ఆరోపించారు. 59 సర్వే నంబర్ల పరిధిలో ఉన్న ఈ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలంటూ సోమవారం ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న నిజమైన పేద రైతులకు పట్టాలు అందకుండా, అక్రమార్కులు రాజకీయ పలుకుబడితో పట్టాలు పొంది రైతుబంధు, బ్యాంకు రుణాలు, రుణమాఫీ వంటి ప్రయోజనాలను కొల్లగొడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత 20 ఏళ్ల కాలంలో (20062025) అసైన్మెంట్ కమిటీ ఎవరికి, ఏ ప్రాతిపదికన పట్టాలు ఇచ్చిందో అధికారిక రికార్డులను బహిర్గతం చేయాలని శ్రీను డిమాండ్ చేశారు. దళిత నాయకుడి ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఈ భూ ఆక్రమణల ఉదంతంపై వెంటనే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ పట్టాలతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని శ్రీను కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించడంపై ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కన్నపూర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

మంత్రి తుమ్మలకు సర్పంచ్ విన్నపం



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ కన్నపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో ఆయన పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత, ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కలిసి సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి!!తుమ్మల నాగేశ్వరరావుని కలిసి గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ కన్నపూర్ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల అభివృద్ధికి అదనపు నిధుల అవసరం ఉందన్నారు. స్పందించిన మంత్రి తుమ్మల, ఎంపీ వేం నరేందర్ రెడ్డిసానుకూలంగా స్పందిస్తూ, ఎమ్మెల్యే!!సంజయ్ కుమార్ తో చర్చించి గ్రామాభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాల ప్రవేశాలకు ఎంపికలు

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో క్రీడ పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు ఎం.ఈ.ఓ నాగభూషణం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాఠశాల 2026 2027 సంవత్సరల ప్రవేశాలకు మార్చి 16 సోమవారం రోజున పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ లో ఎంపికలు నిర్వహించబ డుతాయని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనడం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు 3వ తరగతి చదువుతు ఉండాలి .సెప్టెంబర్ 2018 ఆగష్టు 31,నుండి 2027 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఇందులో పాల్గొనే వారు 30 మీటర్ల స్ప్రింట్ ,ఫ్లెక్సిబిలిటి టెస్టు ,స్టాండింగ్ బ్రాడ్జంప్, సెటిల్ రన్, వర్టికల్ జంప్ , కేజీ మెడిసిన్ బాల్తో ,800 మీటర్ల పరుగు , హైట్ వెయిట్ లు పోటీలు నిర్వహించడం ద్వారా ఎంపికలు జరుగుతాయి అన్నారు .ఆన్లైన్ చేసిన పత్రాలు, ఆధార్ కార్డ్ ,పాఠశాల స్టడీ సర్టిఫికెట్ ,జనన ధృ వీకరణ పత్రం ,3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ ,కుల ధృవీకరణ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు వారి వెంట తీసుకురావలని సూచించారు.

## ఇన్‌స్పైరింగ్ 2026 ఉమెన్ అవార్డు

## జూనియర్ లెక్చరర్ జి. రచన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న తెలంగాణకు చెందిన జూనియర్ లెక్చరర్జి. రచన ప్రతిష్టాత్మకఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 వరించింది. రాజస్థాన్‌కు చెందిన పండిట్ ధర్మ ప్రకాష్ శర్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఫోర్త్ స్క్రీన్ ఎడ్యుకేషన్ సంస్థ ఈ అవార్డును అందజేసింది. సమాజంలో మహిళలను చైతన్యపరుస్తూ, ఇతరులలో సాను కూల మార్పును తీసుకువచ్చే మహిళలను గుర్తించేందుకు ఈ అవార్డును ఏటా నిర్వహిస్తారు. విద్యాశాఖలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న జి.రచన, విద్యార్థినులను ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రోత్సహించడమే కాకుండా, మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆమె సేవలను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్‌లైన్ ఓటింగ్, సంస్థ అంతర్గత పరిశీలన అనంతరం ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ఉమెన్ లెడ్ ఎడ్యుకేషన్ కు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జి.రచన మాట్లాడుతూ, తన కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినందుకు సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని ఆమె పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్పం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, "సరస్వతి మాత ఎక్కడ ఉంటుందో లక్ష్మీ మ్రదేవి అక్కడే ఉంటారు. విద్య ఉంటే ఎక్కడైనా మనం నిలదొక్కుకోగలం" అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మంచి చదువు అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, దేవసాని సన్నీ, కరస్పాండెంట్ ఎం. సప్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

చికిత్స పొందుతూ మృతి



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన చెట్టె కొమురయ్య (63) అనే వ్యక్తి తీవ్ర ఆర్థిక సమస్యలు, అప్పుల బాధతో జీవితంపై విసుగుచెంది పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చెట్టె కొమురయ్య తండ్రి మల్లయ్య, కులం కుర్మా, ఈ నెల 7వ తేదీన పురుగుమందు సేవించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆరోగ్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉండగా ఈ నెల 9వ తేదీ రాత్రి 2 గంటలకు అతను మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ ధృవీకరించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య చెట్టె రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొడిమ్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సందీప్ తెలిపారు.

## రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక ధృవీకరణ పత్రం అందుకున్న వెంనరేందర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారుల నుంచి వెంనరేందర్ రెడ్డి అధికారిక ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపిస్తానని, రాష్ట్ర సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వర రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పూల బొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ సేవకు గౌరవ డాక్టరేట్ పురస్కారం

భీమారం, ప్రభాతవార్త :



మూడుదశాబ్దాలుగా ఉత్తమ సేవలు అందించినందుకు ఆ మహిళ కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. భీమారం మండల సూపర్ వైజర్ గా సేవలు అందిస్తున్న బాలె భాగ్యలక్ష్మి కి 2026 సంవత్సరం కు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా)వారు సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి గౌరవ డాక్టరేట్ అవార్డు భాగ్యలక్ష్మి కి ప్రదానం చేశారు. గతంలో ఈమె రాయికల్ మండలంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో చేసిన సేవలు గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిల్లీలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందించారు. భాగ్యలక్ష్మి గతంలో అక్షర ఉజ్వల కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు ఉత్తమ వాలంటీర్ గా అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సామాజిక కార్యకర్త గా పనిచేసిన సందర్భంలో మహిళలను పొగ నిర్మూలన, గోబర్ గ్యాస్ పై, చెట్లు పెంపకంపై మహిళలను చైతన్యవంతం చేసినందుకు జిల్లా అధికారులు చేతుల మీదుగా బెస్ట్ ఫెసిలిటేటర్ అవార్డు, కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో అధిక ఆపరేషన్లు చేయించినందుకు అప్పటి కలెక్టర్ దేబబ్రతకంఠ చేతుల మీదుగా నాలుగు అవార్డు లు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను వివిధ రంగాలలో చైతన్యం చేసినందుకు బెస్ట్ మోటివేషన్, ఉత్తమ గాయని అవార్డు జగిత్యాల సబ్ కలెక్టర్ శశిభూషన్ చేతుల మీదుగా అందుకున్నారు. బెస్ట్ అంగన్వాడీ టీచర్ గా, ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన పరిచడంతో పాటు తెలంగాణ సంబురాల్లో భాగంగా 10,116 నగదు ప్రోత్సాహం అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజలను అనేక రంగాల్లో చైతన్య పరుస్తూ వివిధ సేవా కార్యక్రమాలు అందించినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. భాగ్యలక్ష్మి కి ఈ అవార్డు రావడానికి సహకరించిన రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్, మెట్టు దాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాయికల్ మండలంతో పాటు ఉమ్మడి మేడిపల్లి మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్ లు అధికారులతోపాటు వివిధ సంఘాల నాయకులు అభినందించారు..

## ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

మల్యాల/ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు గాను ఈనెల 12న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా లో ఇంటర్వ్యూ లు నిర్వహిస్తున్నట్టు ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు, జగిత్యాల లో జిప్కి ఇండియా సంస్థలో (20) హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ( 100) ఉద్యమాల భర్తీకి ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ ,డి ఫార్మసీ, డి ఫార్మసీ, బీ ఎస్సి, విద్యార్హతలు కలిగిన వారు ఈనెల 12న కలెక్టరేట్లోని రెండవ అంతస్తు ఎంప్లాయిమెంట్ కార్యాల యం 218 రూమ్ నెంబర్ లో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంప్లాయిమెంట్ అధికారి సత్తెమ్మ కోరారు,

## ఐఐటి, నీట్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

గంగాధర,ప్రభాత వార్త :

మండలం కేంద్రం లోని మధుర నగర్ సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు 202526 సంవత్సరానికి గాను ఏకలవ్య సిరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటి, నీట్ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి ప్రథమ బహుమతులు సాధించారు. హైదరాబాద్లోని రామకృష్ణ మఠం,లో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ స్థాపకుడు డా. జయప్రకాశ్ నారాయణ్, ఈగురుకులం ఫర్ ఐఎఎస్ స్థాపకుడు అకెల్లా రాఘవేంద్ర చేతుల మీదుగా విద్యార్థులు రాష్ట్రస్థాయి, తరగతుల వారీగా ప్రథమ బహుమతులు, మెడల్స్,మెమొంటోలు అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం సురభి కాన్వెంట్ హై స్కూల్ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య లు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి పిల్లి ప్రణవి (8వ), తరగతుల వారీగా పోతన వేణి శివకుమార్ (6వ), మంచికట్ల స్నేహ (7వ), జంగపెల్లి యశ్వంత్ (9వ) బహుమతులను సాధించిన విద్యార్థులను అభినందించి వారికి మెమొంటోలు, మెడల్స్ అందజేశారు.ఐఐటి, నీట్ వంటి పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.




## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆడబిడ్డ పెళ్లికి భరోసా కల్యాణ లక్ష్మి**

**పేద మధ్యతరగతి ప్రజలకు వరం సిఎంఆర్ఎఫ్**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండల పరిషత్ కార్యాల యంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి క్రింద రూ. 90,10,440 ఆర్థిక సాయం మంజూరు అయింది. అలాగే 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ:10,86,000 ఆర్థిక సహాయం మంజూరు అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి ఆడబిడ్డల పెళ్ళికి కళ్యాణ లక్ష్మి భరోసా కల్పిస్తోందని అనారోగ్యంతో, ప్రమాదాల్లో గాయపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుంది అన్నారు. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత,ఎంపి డిఓ దమ్మని రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,రామిడి రాజిరెడ్డి,గును కొండ బాబు, బొరాజు ప్రభాకర్ రెడ్డి,పడాల భాగ్యలక్ష్మి రాజన్న, వేముల భాస్కర్,కడారి హరిక కనకయ్య,రాచమల్ల రవి,బాబ లక్ష్మి మధు,చిందం ఆంజనేయులు,బిర్ల ఆనందం,రెండ్ల శ్రీనివాస్,బాసవేణి శ్రీనివాస్,అరె తెజ శ్రీ రాజశేఖర్, సాగి అజయ్ రావు, కర్ర విద్యా సాగర్ రెడ్డి,మంత్రి మహేందర్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెం పంచాయతీలో పరిశుభ్రత ఉత్సవం

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99వ ప్రణాళిక సందర్భంగా సోమవారం రేగులగూడెం గ్రామ పంచాయతీలోని బూడిదపల్లి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పాగె ఆమని–సురేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిసెనంట్, ప్రజలందరూ కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు, దట్టాలు, పబ్లిక్ ప్లేసులు, డ్రైనేజీలు తొలగించి పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలలో పర్యావరణ శుభ్రతపై అవగాహన పెరిగిందని సర్పంచ్ పాగె ఆమని–సురేష్ తెలిపారు.




## కోరుట్లలో ఘనంగా 2కే రన్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం కోరుట్ల పట్టణంలో ఖి2రీ రన్ఖి నిర్వహించారు. స్థానిక కృష్ణా మందిరం వద్ద ప్రారంభమైన ఈ పరుగులో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ యువతీ యువకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శ్రమదానం నిర్వహించాలని, కౌన్సిలర్లు అందరూ తమ వార్డుల్లో పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యమన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్దే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, మార్కెట్కు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ బట్ట సంచులను వెంట తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పురపాలక సంఘం సిబ్బంది, పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆందోళన


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని చిన్న మెట్పల్లి మాదాపూర్ గ్రామాల మధ్య చిన్న మెట్పల్లి గ్రామ గీత కార్మికులు ఆందోళన నిర్వహించారు. గ్రామ శివారులో ఉన్న ఈతవనం సమీపంలో రైస్ మిల్ నిర్మాణం చేపట్టడం వల్ల అందులో నుండి వచ్చే దుమ్ముతో ఈత చెట్లు నాశనం అవుతున్నాయని, దానివల్ల వృత్తి కి నష్టం వాటిల్లుతుందని రోడ్డుపై బైఠాయించారు. గత కొన్ని రోజులుగా రైస్మిల్ పనులు నిలిపివేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు కలిసినప్పటికీ నిర్మాణం ఇంకా కొనసాగుతుందని వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సుమారు 66కుటుంబాలు గీతా కార్మిక వృత్తి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, చెట్లు లేకపోతే మకు వృత్తి లేదని, దీని వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఓలంపియాడ్లో సత్తా చాటిన రైసింగ్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




పట్టణంలోని రతాల పంపు లో గల రైసింగ్ హై స్కూల్ విద్యార్థులు ఓలంపియాడ్, ఐఐటీ నిట్ ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షలో జయేంద్ర 8వ తరగతి, కి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్, ఓలంపియాడ్ లో తగియ్య సిమీన్ 3వ తరగతి కి రాష్ట్ర స్థాయి లో మొదటి ర్యాంక్ సాధించారు. కాగా హైదరాబాద్ లోని రామకృష్ణ మఠం లో విద్యార్థులకు జయ ప్రకాష్ నారాయణ మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కూడేల లిఖిత, డైరెక్టర్లు చిప్ప మోహన్, షహనాజ్ బేగం విద్యార్థులను అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**✱ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 9, ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని, నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ తనకు సమీకృత కూరగాయల మార్కెట్ లో కేటాయించిన దుకాణాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతోపాటు మరి కొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ నుండి బోర్ పాయింట్ గుర్తించి బోర్ వేయడం జరిగిందని, ఇట్టి బోరులకు విద్యుత్తు లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**-మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐ టి ఐ ప్రాంగణంలోని ఎ టి సి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ పెద్దపల్లి'గా మారుద్దాం

**మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పిలుపు**



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం పెద్దపల్లి పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జెండా చౌరస్తా, మజీద్, అమర్ నగర్ చౌరస్తా మీదుగా జూనియర్ కళాశాల మైదానం వరకు కొనసాగింది. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ ఇళ్లలోని చెత్తను తడి, పొడిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పెద్దపల్లి నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలందరూ సహకరిస్తే పెద్దపల్లిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన 'స్వచ్ఛ పట్టణం'గా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు మరియు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మొలుగురి కమల్, నల్లాల పద్మ సురేష్, అక్కెపల్లి సుజాత క్రాంతి, మున్సిపల్ మేనేజర్ లింగయ్య, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, మెప్మా టీఎంసీ స్వప్న తదితర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా శక్తికి అక్షర జేజేలు

**ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం**

**అన్ని రంగాల్లో మహిళలు మరింత రాణించాలి : ఎంఈఓ సరస్వతి**



**జూలపల్లి, ప్రభాతవార్త:** కుటుంబానికే కాదు సమాజానికే మహిళలు దిక్సూచి అని జూలపల్లి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కే.సరస్వతి అన్నారు. ఈ మేరకు సోమవారం జూలపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబానికే పరిమితం కాకుండా సమాజ గమనాన్ని మార్చే శక్తిగా ఎదిగారని, తల్లిగా, గురువుగా, నాయకురాలిగా వారు పోషిస్తున్న పాత్రలు వెలకట్టలేనివని కొనియాడారు. చదువు, క్రీడలు, సైన్స్, రాజకీయం వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతూ అద్భుత విజయాలు సాధిస్తున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణానికి మహిళా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అమోఘమని ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులు కూడా ఎంఈఓ సరస్వతిని సాదరంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.రాజ్యలక్ష్మి, పి. సునిత, ఎన్.పద్మజ, వేముల త్రివేణి, ఎన్.అరుణకుమారి, వి. అంజలి, ఎ.మాలతి, బి.మమత, ఎం. సరిత, ఎం.కవిత, బి.రాణి సుప్రియా, డి.పద్మ, పి.రేఖ, రేష్మాబాను, జె.రజిత, శోభారాణి, ఎల్. స్రవంతి, ఎస్.తిరుమల, కె.ప్రియాంక తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# పెద్దమ్మ దేవాలయానికి విద్యుత్ మోటార్ వితరణ

**-లయన్స్ క్లబ్ ఉదారత**



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో మూలసాల గ్రామ పెద్దమ్మ దేవాలయానికి విద్యుత్ మోటార్‌ను బహుకరించారు. రాజరాజేశ్వర ఎలక్ట్రికల్స్ యజమాని, లయన్ మిట్టపల్లి శ్రీధర్ ఆర్థిక సహాయంతో రూ. 7,000 విలువైన ఈ మోటార్‌ను సోమవారం గ్రామస్తులకు అందజేశారు. మూలసాల గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్ దేవాలయానికి మోటార్ అవసరమని క్లబ్ దృష్టికి తీసుకురాగా, లయన్ శ్రీధర్ వెంటనే స్పందించి దీనిని వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ మాట్లాడుతూ.. మిట్టపల్లి శ్రీధర్ ఉదార స్వభావాన్ని అభినందించారు. గతంలోనూ ఆయన అనేక దేవాలయాలకు అవసరమైన సామాగ్రిని, మోటార్లను విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు. క్లబ్‌లో చేరిన స్వల్ప కాలంలోనే ఇటువంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాత మిట్టపల్లి శ్రీధర్‌తో పాటు సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్, లయన్స్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ మహేందర్ రావు, సభ్యులు జయపాల్ రెడ్డి, రాజగోపాల్, రమేష్, మహేందర్ రెడ్డి, సాయిలు, కేశ నర్సయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను ఆదుకోండి.. మెడికల్ బోర్డు నిర్వహించండి

**ఎన్నికల హామీ అమలు చేయాలి : మిరియాల రాజిరెడ్డి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఏడాదికి పైగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో వేలాది మంది కార్మికుల పిల్లలు డిపెండెంట్ ఉద్యోగాల అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో గెలిచిన కాంగ్రెస్ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి వెంటనే జోక్యం చేసుకుని మెడికల్ బోర్డు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాజిరెడ్డి ఆరోపించారు. అధికారాన్ని అనుభవించడం తప్ప కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో మెడికల్ బోర్డుకు హాజరైన కొంతమంది కార్మికులను సర్వేస్ విభాగానికి బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి వారికి మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుద్ధ ప్రసాద్‌ను త్వరలో కలిసి మెడికల్ బోర్డు అంశంపై చర్చిస్తామని తెలిపారు. యాజమాన్యం స్పందన ఆధారంగా భవిష్యత్ పోరాట కార్యాచరణను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కార్మిక కుటుంబాలకు ఉద్యోగాల కల్పన కోసం కోర్టును కూడా ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర నాయకులు అబ్బు శ్రీనివాసరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, భేతి చంద్రయ్య, పల్లె సురేందర్, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, రొడ్డ సంపత్, మాసిడి సాయి చరణ్, వేణు, కె. నాగేశ్వరరావు, అనిల్ రెడ్డి, కళాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు అవగాహన

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలం ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గల ఐకెపి సమావేశ మందిరం లో 3 మార్చి 2026 నుండి ఐదు రోజులుగా వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వహించి సోమవారం ముగిసిన సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను ఎంపీడీవో వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి శాలువాతో సన్మానించి శిక్షణ తీసుకున్న సర్టిఫికెట్ ను అందజేశారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమములో చాలా అంశములు పై అవగాహన



కల్పించుకోవడం జరిగిందని ఇలాంటి శిక్షణ కార్యక్రమములు తరచుగా నిర్వహించడం వలన చైతన్య వంతులుగా అవుతామని , పంచాయతీ రాజ్ చట్టం లో చాలా తెలుసుకోవడం జరిగిందని మాకు అన్ని రకముల సౌకర్యములు కల్పించిన ఎంపీడీవోకు వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు అనంతరం భీమరపల్లి తదితర గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎంపీడీవో అనిల్ రెడ్డిని, టిఓటీలను సన్మానించినారు ఈ కార్యక్రమములో సీనియర్ అసిస్టెంట్ వెంకటాచారి, జూనియర్ అసిస్టెంట్ సతీష్, టిఓటిలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పాషా

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తీసుకో వాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా కోరారు. ఈ సందర్బంగ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహనికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఇలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపతంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నిందితులను ఉపేక్షి ంచమని ఆయన హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



రంజన్ నెల ఉపవాస దీక్ష సందర్భంగా సోమవారం మెట్ పల్లి కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ రయీస్, ముకీమ్ , లతీఫ్, ఇంతియాజ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి బిస్మిల్లా మస్జిద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఖాజా అజీమ్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, బత్తుల నరేష్, రెబ్బాస్ మహేష్, గుడికందుల అజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరు కావాలి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కోటిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 13న ప్రారంభం కానున్న స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని డాక్టర్ రఘును కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం బీజేపీ నాయకులు డాక్టర్ రఘును మెట్ పల్లి లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం డాక్టర్ రఘు రూ. 10 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చిట్యాల శ్రీధర్, కోశాధికారి దూలూరి ప్రభాకర్ రెడ్డి, దండవేని నర్సయ్య, వీడీసీ చైర్మన్ వంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ కొండవేన దివ్య

**రామగిరి ప్రభాతవార్త:** అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొండవేణ దివ్య సుధాకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అంగన్వాడీ 3 కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ సందర్శించారు. పిల్లలకు అన్నప్రాసన గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అలాగేబాలింతలకి బాలమృతం గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు సభ్యురాలు నిమ్మల మమతసంతోష్ అంగన్వాడీ టీచర్ , సిబ్బంది పాల్గొన్నారు

## హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరుస్తాం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**మెట్ పల్లి పట్టణంలోని హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరుస్తామని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హిందూ స్మశాన వాటికలో చేరుకుపోయినా చెత్త,చెదారాలు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందితో తొలగించారు. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను జెసిబి సాయంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరిచి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం స్పందన, కౌన్సిలర్లు బొడ్ల ఆనంద్, అజయ్, పందిరి రమేష్ ,నాయకులు ధర్మపురి వేణుగోపాల్, మున్సిపల్ అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఆర్వో బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాం

– మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



పట్టణ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 16అంశాలకు సంబంధించిన బిల్లు సభ్యుల సహకారంతో ఆమోదం పొందింది. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విలీన వార్డులలో అభివృద్ధి పనులపై అదేవిధంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత 2 సంవత్సరాలుగా మున్సిపల్‌లోని అన్ని వార్డులలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ శేఖర్, పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీ కళాశాలలో మహిళా దినోత్సవం

ఉత్సాహంగా క్రీడా పోటీలు

**గోదావరిఖని, ప్రభాత వార్త:**స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్రపై అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మహిళా అధ్యాపకురాలు డాక్టర్ సుధ మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. డాక్టర్ అంబిక మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అధ్యాపకురాలు జ్యోతి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైందని వివరించారు.మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిల కోసం కబడ్డీ, పరుగు పందెం, మ్యూజికల్ చైర్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. పరుగు పందెంలో ఎం.కాం విద్యార్థిని పల్లవి మొదటి బహుమతి, ప్రవళిక ద్వితీయ బహుమతి, ఎంబీఏ విద్యార్థిని అక్షిత తృతీయ బహుమతి గెలుచుకున్నారు.మ్యూజికల్ చైర్ పోటీలో ఎంబీఏ విద్యార్థిని ఐ.సంధ్య మొదటి బహుమతి, జి.నికిత ద్వితీయ బహుమతి, ఎంసీఏ విద్యార్థిని కే.భవాని తృతీయ బహుమతి సాధించారు. కబడ్డీ పోటీలో జూనియర్ జట్టు సీనియర్ జట్టుపై విజయం సాధించి ఆకట్టుకుంది.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, జ్యోతి, డాక్టర్ రవి, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, శ్యామ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్‌తో పాటు ఎంబీఏ, ఎం.కాం, ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించారు. ఇబ్రహీంపట్నం వైద్యురాలు డాక్టర్ వనజ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించగా, 282 మంది రోగులను వివిధ రకాల వైద్యులు పరీక్షించారు. వంద మంది రోగులను ఉన్నత స్థాయి ఆసుపత్రులకు సిఫారసు చేశారు. ఇశిబిరంలో డాక్టర్లు ప్రశాంత్, అనుష, సందీప్ కుమార్, హరికృష్ణ, స్వర్ణ, లావణ్య వివిధ రోగులను పరీక్షించి మందులు అందించారు. కాగా ఈ శిబిరాన్ని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగంరాజు, ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి తో కలిపి శిబిరాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, బొమ్మెన గణేష్, నేమురి నరేష్, ఆస్పత్రి సిబ్బంది విజయభాస్కర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పుతోనే మహిళా సాధికారత

సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



సామాజిక మార్పుతోనే మహిళల్లో సాధికారత వస్తోందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా, సోమవారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ, సామాజికంగా వచ్చే మార్పులే మహిళలకు సాధికారత తెచ్చిపెడతాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తున్నప్పటికి, పనిచేసే చోట వారు కొంత లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం దురదృష్టకరం అన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే అలాంటి ఉద్యోగినిలు చట్టపరమైన రక్షణ కోసం మండల న్యాయసేవ కేంద్రాల్ని సంప్రదించవచ్చాన్నారు. పురుషుల్లోనే కాదు, వారికన్నా మేమేం తక్కువ కాదని మహిళల్లోను మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ఆయన మహిళా న్యాయవాదులు సిబ్బంది తో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, మహిళా న్యాయవాదులు మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతి, మెడిచెల్మల సుమలత, మాలేపు సంధ్యా రాణి, లోకిని హరిచందన, సూపరేంటెండెంట్ వసంత, కోర్టు సిబ్బంది ఇందిర, విజయలక్ష్మి, భాగ్య లక్ష్మి, మనీషా, సుష్మ, స్వాతి, సరిత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెడలోని పుస్తేల తాడు పట్ట పగలే చోరీ

ఇంటివద్దనే ఫిర్యాదు స్వీకరణ

**వీణ వంక,ప్రభాత వార్త:** వీణ వంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన వృద్ధురాలైన వితంతు నార్ల కమలమ్మ సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ప్రవేశించి ,80 వేల విలువగల పుస్తేల తాడు ఎత్తుకొనిపోగా,ఇట్టి సమాచారాన్ని గ్రామ సర్పంచ్ మ్యాదగోని తిరుపతి పోలీసులకు సమాచారం అందించగా ,వెంటనే జమ్మికుంట రూరల్ సీఐ కె లక్ష్మీ నారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి లు సంఘటన స్థలానికి చేరుకొని,బాధిరాలు నుండి ఇంటివద్దనే ఫిర్యాదు స్వీకరాంచీ, కాగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.




# ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

"సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు



మండల అధికారులు పెండింగ్ ఫైళ్ల పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్డి రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షి ంచారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి, సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ అందజేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడు కిషన్ కుటుంబాన్నిఆదుకుంటా



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన గీత కార్మికుడు సాయిలి కిషన్ గౌడ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం పరమర్శించారు. ఈ విషాద ఘటన పై తీవ్ర విచారం వ్యక్తం చేసి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు కిషన్ గౌడ్ కుటుంబ పరిస్థితిని కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ కిషన్ గౌడ్ ఇద్దరు పిల్లల పేరుమీద చెరో లక్ష రూపాయల చొప్పున రూ. 2 లక్షల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు. ఈ మేరకు డిపాజిట్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని గీత కార్మికుల జీవితాల్లో ఇలాంటి ప్రమాదాలు జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్ గ్రేషియా, ఇతర సహాయ, సహకారాలు త్వరితగతిన అందేలా చూడాలని స్థానిక నాయకులను, అధికారులను ఆయన ఆదేశించారు. కేటీఆర్ వెంట సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, పలు గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బోరు మోటర్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో సోమవారం నూతన బోర్ మోటార్ ను గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ప్రారంభించారు. గ్రామంలోని 1,10 వార్డులలో నీటి కొరత ఉండడంతో తక్షణము బోరు మోటర్ బిగించి నివారణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా గ్రామంలో నీటి కొరత లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు శంకర్, అంజయ్య, దేవయ్య, శ్రీను, రాములు, నాయకులు చంద్రం, రాజేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెన్త్ విద్యార్థులకు చిరు కానుక అందిస్తున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులకు కేటీఆర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందిస్తున్న విషయం తెలిసిందే. గత పది రోజులుగా సిరిసిల్ల నియోజకవర్గవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ మేరకు సోమవారం తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామం లోని మోడల్ స్కూల్ లో 91మంది విద్యార్థులకు బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షి ంచరాని వారు పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్వాలా సాయిరాం, మాజీ సర్పంచ్ వేముల శ్రీమతి, కలకుంట్ల నాగేశ్వర్రావు, వేముల కిషన్, మామిడాల శ్రీనివాస్, వేముల వెంకటేశం, మేరుగు శేఖర్, మేరుగు తిరుపతి, సాధనందం, గడ్డం కిరణ్, కుచన సాయి, వేముల రవి, తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈజీఎస్ నిధుల నుండి రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ రాగుల రాజీరెడ్డితో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపిప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా గ్రామపంచాయతీలకు చేరడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛత నియమాలు పాటించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత నియమాలు పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన 5కే రన్ లో జిందం కళ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. విజయం సాధించి జాతీయ స్థాయిలో అవార్డులను తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ,మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, అధికారులు మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుండి 179 అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామవార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

ముస్తాబాద్ ప్రభాత వార్త



:ముస్తాబాద్ మండలం కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డుసభ్యులకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మండలములోనీ 22 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు మొదటి విడతలో ఐదు రోజుల పాటు10 గ్రామాలకు చెందిన100 మంది వార్డు సభ్యులకు శిక్షణానిస్తారు. రెండవ విడతలో మరో 12 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో వార్డు సభ్యులకు గ్రామపరిపాలన విధానంపై ట్రెయినర్స్ అవగాహన కల్పిస్తారు. ఐదుగురి ట్రైనర్స్ ఆధ్వర్యములో జరిగే ఈ తరగతులను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములో ట్రైనర్ లు ప్రియాంక, సాయి, సుధ, రంజిత్, అనిల్ గ్రామవార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ మోసలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలి

- సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ
- నర్సింగ్ విద్యార్థినులకు సైబర్ నేరాల నివారణపై అవగాహన






**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ.. మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్ల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి కూడా వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్‌ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, టౌన్ ఎస్.ఐ సుప్రియా, కళాశాల సిబ్బంది, కళా బృంద సభ్యులు మరియు సుమారు 250 మంది నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు, వినతులు వచ్చా యని, వాటిని వెంటనే సంబం ధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల, మెట్ పెల్లి , ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీర్‌పూర్ పి.ఎం.శ్రీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ హెచ్ఎం జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క ప్రాధాన్యత బాధ్యతలు, వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళల గొప్పతనం గురించి మరియు విలువలతో కూడిన విద్య గురించి విద్యార్థులకు అవగాహన చేశారు, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలకు మరియు వంట సిబ్బందికి, స్కావెంజర్లకు ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ,ఉపాధ్యాయురాలు మ్యాన రమాదేవి, బోగ నాగరాణి ,బాణావత్ స్వరూప, కందుకూరి లలిత , గంగిపల్లి మోనిక, వంట సిబ్బంది సింగం లక్ష్మి , ఐలేని మల్లవ్వ, రాగుల జమున మరియు స్కావెంజర్ బండపల్లి లక్ష్మి త్ర పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ కరాటే ఎంతో దోహదపడుతుంది

### -మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

రాయికల్ ప్రభాతవార్త:

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్, కరాటే ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. ది ఇంటర్నేషనల్ హుయాన్ చుంగ్ నింజాస్ మార్షల్ ఆర్ట్స్ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ తెలంగాణ రాష్ట్రస్థాయిలో జగిత్యాల జిల్లా ధర్మపురిలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్ షిప్ 2026 రాయికల్ పట్టణానికి చెందిన ముక్కేర శ్రీచందన, గంగాధరి హన్సిత్, కండ్లపల్లి శశాంక్ చందోలి ప్రణీత, పెరుమండ్ల విహరిలు బంగారు పతకాలు, వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య, పెరుమండ్ల విశ్వశ్రీలు వెండి పతకాలు, ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు విద్యార్థులు బంగారు పథకం ప్రశంస పత్రం సాధించగా విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, వేముల రాము, కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం

### ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా తమపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, గతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధనంపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, సోమవారం కోర్టు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాట్లాడుతూ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నక్క సతీష్ డిమాండ్ చేశారు.

## సీనియర్ సిటిజెన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి

### -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పిల్లల నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్ల ప్రతినిధులకు జిల్లా లోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబెర్స్ గా నియమించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ధర్మపురిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి సమస్యలను విన్నవించారు. జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు కోఅప్షన్ సభ్యులుగా నియమించాలని, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యా లయం, కౌన్సిలింగ్ కేంద్రానికి దరూర్ క్యాంపు లో 5 గుంటల ప్రభుత్వ స్థలం, నిర్మాణంకు నిధులు కేటాయించాలని, కొంత కాలంగా అపి వేసిన సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు మళ్ళీ జారీ చేయించాలని అ వినతి పత్రం లో కోరారు. మంత్రి సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో లో కోటిన్నర రూపాయల్తో వృద్ధాశ్రమం, డే కేర్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డి. యాకూబ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన శివ కళ్యాణోత్సవాలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో సోమవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివ కళ్యాణోత్సవాలలో చివరి రోజు ఆలయ అర్చకుల నేతృత్వంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం బలిహరణ చేశారు. శ్రీ స్వామివారి త్రిశూల యాత్ర నిర్వహించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధర్మగుండంలో అవబృధ స్నానం గావించారు. రాత్రి ఏకాదశావరణములు, ఏకాంత సేవతో ఐదు రోజుల పాటు జరిగిన శివ కళ్యాణ ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సమీకలెక్టర్ చిత్రా మిశ్రా

### ప్రజావాణికి 352 దరఖాస్తులు

**కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):**

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షి ంచి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తుపై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షి స్తానని తెలిపారు.దరఖాస్తులను పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్,లక్ష్మి ్మ కిరణ్,



# పరిశుభ్రతే సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

## నగరంలో 2కే రన్

### ఈవేస్ట్ సేకరణ డ్రైవ్

**కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 2కే రన్తో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి కలెక్టరేట్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు నిర్వహించిన 2కే రన్లో నగరపాలక సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు, ట్రైనీ పోలీస్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియం పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టి ప్లాస్టిక్,గాజు ముక్కలు వంటి వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరవ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి రోజు ఐదు డివిజన్లలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తూ డ్రైనేజీలు, వీధులను శుభ్రపరుస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బయట పడేయకుండా నగరపాలక సంస్థ సిబ్బందికి అందజేయాలని కోరారు.పరిశుభ్రమైన నగర నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలోని 66 డివిజన్లలో పారిశుధ్య పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రతి డివిజన్లో అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నగర పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, పరిశుభ్ర నగర నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, అధికారులు,పోలీస్ ట్రైనింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం..

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త):**

ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణ పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష ్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశువైద్యాధికారి డాక్టర్ టి.మోనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి ్మనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు పోలు రాము,రమేష్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బ తదితరులు



# అల్ఫోర్స్ లో వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

విద్యార్థులకు సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందించడంతో విద్యలో రాణించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నగరంలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ మైదానంలో "కళాకృతి" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ భగత్ నగర్ శాఖ వార్షికోత్స వ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులు తప్పనిసరిగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో అనేక విజయాలను సొంతం చేసుకోగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులను మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉంచాలన్నారు. మొబైల్ ఫోన్స్ తో విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం



అవుతుందని,విచారం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు చదవాలని తెలిపారు. తల్లిదండ్రుల మార్గదర్శకాలను పాటించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా ఉత్తేజ ప్రచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు..

కరీంనగర్ వార్త

# కన్నతల్లికి బువ్వ పెట్టని కసాయి బిడ్డా....

### బిడ్డ ను నమ్మి భూమి రాసిస్తే బువ్వ పెడుతలేదు

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త):**

నవ మాసాలు మోసి కనిపెంచిన పేగు బంధం కన్నబిడ్డ కదా కడవరకు ఉంటదని ఉన్న భూమి రాసిస్తే బువ్వ పెట్టడం లేదని పోలీస్ స్టేషన్ మెట్లుఎక్కిన ఘటన తిమ్మాపూర్ మండల కేంద్రం లో చోటుచేసుకుంది.



వివరాల్లోకి వెళితే స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన అలువాల ఎల్లవ్వ, మల్లయ్య దంపతులకు ఐదుగురు కుమార్తెలు.అనారోగ్యం తో మల్లయ్య మరణించారు.ఎల్లవ్వ పోషణ బాధ్యత రామకృష్ణ కాలనీ ఉంటున్న ఒక కూతురు చూసుకుంటానని, ఎల్లవ్వకు ఉన్న రెండు గుంటల భూమి రాయించుకుంది.ప్రస్తుతం ఎ ల్లవ్వను పట్టించుకోక పోవటం తో చీమల కుంటలోని మరో కూతురు వద్ద ఉంటుంది.ఐతే తనను కడవరకు పోషిస్తననటే భూమి ఇచ్చానని, ఇప్పుడు తనకు బువ్వ పెట్టడం లేదని, ఆ భూమిని తిరిగి ఇవ్వాలని ఎల్లవ్వ సోమవారం ఎల్ యం డి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది.నడవలేని దుస్థితి లో ఉన్న ఎల్లవ్వ వద్దకు ఎస్సై సయ్యద్ అన్వర్ రాగ ఎల్లవ్వ రోదిస్తూ తన బాధ చెప్పుకుంది.న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ కు వచ్చిన ఎల్లవ్వను చూసి ఐదుగురు బిడ్డలు ఉన్న అవ్వకు బుక్కెడు బువ్వ పెట్టడం లేదని విచారం వ్యక్తం చేశారు.

# ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి...

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త):**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం నుండి మన ఇసుక వాహనం ద్వార గతంలో ఇసుక బుక్ చేసుకునేవారు కానీ మోయ తుమ్మెద వాగులో నీరు వచ్చినందున అంతరాయం వచ్చిందని, ఇప్పుడు మోయ తుమ్మెద వాగులో నీరు లేనందున మళ్ళీ ఇసుక రీచ్ ను రీ ఓపెన్ చేయటం వలన రేణికుంట గ్రామంలో ఉన్న దాదాపు 50 ట్రాక్టర్ యజమానులకు లేబర్స్ ఉపాధి దొరుకుతుందని, రేణికుంట గ్రామాన్ని ఆనుకుని 23 గ్రామాలకు స్థానిక అవసరాల కోసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక అవసరం ఉందని కలెక్టర్ కు సర్పంచ్ ఎలుక ఆంజనేయులు వినతిపత్రం ఇచ్చారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలిపి త్వరలో ఇసుక రీచ్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఉప సర్పంచ్ ల్యాగాల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ కనపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు



# రాములోరి సాక్షిగా.. అధికారుల రాజ్యం.. దేవుడి సొమ్ములు అంత బోజ్యం..

## ఆలయ ఈవో.. అధికారులపై ప్రజావాణిలో ఆలయ కమిటీ పాలకవర్గం ఫిర్యాదు..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఆపరఅయోద్యగా.. భద్రాద్రిగా విరాజిలుతున్న హిక్షాకుల కాలం నాటి ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయం కరీంనగర్ కొత్తజిల్లాకే ఒకే ఒక్క అతిపెద్ద ఆలయం. ఈ ఆలయానికి ఆలయ కమిటీ చైర్మన్ పాలకవర్గ సభ్యులు ఉన్నప్పటికి వాళ్ల తూతూ మంత్రంగానే ఊగిసలాడుతున్నారు. ఈ ఆలయంలో కార్యనిర్వాహణాధికారిగా కొనసాగుతున్న ఆ అధికారి, ఆయన అనుచరగణం పుష్కర కాలంగా ఇక్కడే పాతుకుపోవడంతో ఆలయానికి చెందిన ఆదాయ, వ్యయాలు, దుకాణ సముదాయాల టెండర్లు అంత బినామీల పేర్లతో కట్టబెడుతూ లక్షలాది రూపాయలు ఇల్లందకుంట రాములోరి సాక్షిగా ఏ యేడుకు యేడు అధికారులు దోచుకు తింటున్నారని సోమవారం దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఆయన పాలకవర్గ డైరెక్టర్లు జి పరమేష్, జి కిరణ్, ఆర్ నారయణరెడ్డి, భూపాల్‌రెడ్డి, కిషన్‌రెడ్డిలు కరీంనగర్‌లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు దేవాదయశాఖ అసిస్టెంట్ కమీషనర్‌కు, వరంగల్ డిప్యూటి కమీషనర్‌కు ప్రత్యేక్షంగా వెళ్లి ఫిర్యాదు చేసారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానం ఎక్జిక్యూటివ్ అధికారి ఆయనకు తొత్తులు అయిన వారిని ఉద్యోగులుగా తన కింద నియమాకం చేసుకుని వక్రమార్గంలో ప్రభుత్వానికి రావల్సిన ఆదాయిన్న అడ్డదారిల్లో గండికొడుతున్నారని వారు ఆరోపించారు. ఆలయానికి ఇక్కడ సంవత్సరాల తరబడి పర్మినెంట్ ఈవో లేకపోవడంతో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాములోరి ఆలయ సముదాయానికి సంబంధించిన దుకాణాలు ఏర్పటు చేసుకునే స్థలాలు, మిఠాయి షాపులు, గాజుల షాపులు, బొమ్మలు, ఆటవస్తువుల షాపులు, కుంకుమ ప్రసాదంలు విక్రయించే షాపులు వేరే ప్రాంతం వాళ్లకు అడ్డదారిలో లీజుకు ఇచ్చుకుంటూ దేవస్థానం ఆదాయానికి గండికొడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో సీతరామచంద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగనుండగా లడ్డు, పులిహోర విక్రయాలు గతంలో ఇచ్చిన వారికే ఎలాంటి టెండర్ పిలవకుండా అడ్డదారిలో ఇవ్వడం జరిగిందని, దీని మూలంగా లడ్డు, పులిహోర నాణ్యతతో పాటు సరైన పరిహారం భక్తులకు చెందడం లేదని ఆలయ పాలకవర్గం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇల్లందకుంట రాములోరి ఆలయంలో ప్రతియేట వందలాది పెళ్లిళ్ల జరుగుతాయని పెళ్లి చేసుకునివారికి ఇచ్చేరసీదు ఒకటి, వారి దగ్గరి బంధువలకు, పరిచయస్తులకు ఇచ్చే రసీదులో వేరని, అందినంతలో దండుకుంటున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ సముదాయం పూర్తికాక.. స్లాబ్‌ల పైన నీరు





నిలిచిపోయి ప్రమాదం ఉన్నప్పటికి ఆలయ కార్యనిర్వాహణ అదికారి నిమ్మకు నీరెత్తనున్నట్లు వారు ఫిర్యాదులో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాములోరి ఆలయ సముదాయంలో ఉన్న స్థానిక ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయాల నుండి నెల నెలకు ఎంతమొత్తంలో కిరాయిలు వస్తున్నాయో...? అధికారులు వెల్లడించడం లేదని వారు పేర్కొన్నారు. 2024-25 సంవత్సరాల బ్రాహ్మత్సవాలు ఆదాయ, వ్యయాలు తెలియపర్చడం లేదని పాలకవర్గం ఫిర్యాదులో పేర్కొంది. ఇల్లందకుంట ఆలయంలో జరుగుతున్న అధికారు విచ్చలవిడిగా స్వాహా చేస్తున్న తరుణంలో రాములోరి భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి మనోభావాలు దెబ్బతింటున్నాయని పాలకవర్గం ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రాములోరి బ్రహ్మోత్సవాలు, ఆలయ కమిటీ చైర్మన్‌కు పాలకవర్గ సభ్యులను సంప్రదించకుండా అభివృద్ధికి గండికోతుటున్నారని వారు అన్నారు. ఇల్లందకుంట గ్రామ ప్రజలు ఆలయానికి వచ్చే చుట్టుపక్కల గ్రామస్తులు.. సుమారు పలు గ్రామస్తులు వచ్చి ఫిర్యాదు చేసిన వారిని లెక్కచేసిన పాపాన పోలేదని, ఆలయాలలో దేవుడి సొమ్ము పక్కదారి పడుతున్న సంఘటనలపై ఆధారాలతో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు, ఆలయ కమిటీ డైరెక్టర్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు.

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్.. నేనే రాజు.. నేనే మంత్రి.. అన్న దోరణి వీడాలి..

## ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీలో అన్ని వర్గాల ప్రజల సహాకారంతో మొదటిసారిగా వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికై మున్సిపల్ చైర్మన్ అందరి సహాయ సహాకారాలతో బాధ్యతలు చేపట్టిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్). కొద్ది రోజుల సమయంలోనే మున్సిపాలిటీలో తీసుకుంటున్న నిర్ణయాలు వార్డులలో వార్డు కౌన్సిలర్‌లకు తెలియకుండా తీసుకుంటున్న నిర్ణయాలు ఏకచక్రదీపత్యంగా ఉన్నాయని ఈ పంచాయితీరాజ్, మున్సిపాలిటీ వ్యవస్థకు సరైందికాదని జమ్మికుంట హౌసింగ్ బోర్డు ఆరోవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ తీరుపై అసహనం వ్యక్తం చేసారు. మున్సిపాలిటీలో పట్టణ అభివృద్ధి కోసం నలుగురు అమోదించే మంచి పనులపై నిర్ణయం తీసుకునే అధికారం మున్సిపల్ చైర్మన్‌కు ఉన్నప్పటికి 30వార్డుల పరిదిలో చేపట్టబోతున్న అభివృద్ధి పనులు, అక్కడ ఏర్పాటు చేసే ప్రజాసంక్షేమ కార్యక్రమాలు కనీసం వార్డు కౌన్సిలర్‌లకు సమాచారం ఉండాలని, అలాంటిదేమి లేకుండా నేనే రాజు.. నేనే మంత్రి



అన్న దోరణిలో ఆయన ప్రైవేట్ సైన్యాన్ని వెంటపెట్టుకుని వార్డులలో తిరుగుతూ, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల హక్కులను హరిస్తున్నాడని స్వర్ణలత ఆవేదన వ్యక్తం చేసారు. మున్సిపాలిటీలో రాజకీయ పార్టీలు ఎన్ని ఉన్నప్పటికి విజయం సాదించిన 30మందిని రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అభివృద్ధిపై ఒక చైర్మన్‌గా కౌన్సిలర్‌లకు సూచనలు చేయడం.. వారి వార్డులో ఉన్న సమస్యలపై వారి మనోభావాలు తెలుసుకోవడం మున్సిపల్ చైర్మన్‌గిరి బాధ్యత అన్న విషయం చైర్మన్ ప్రశాంత్‌కుమార్ గుర్తించాలని మహిళలే కదా.. అని చిన్నచూపు చూడవద్దని కౌన్సిలర్ స్వర్ణలత హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన తమపై.. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ అన్న భావనతో కౌన్సిలర్‌లతో చైర్మన్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని స్వర్ణలత ఆవేదన వ్యక్తం చేసారు. జరుగుతున్న ఈ సంఘటనలపై తక్షణమే మున్సిపల్ కమీషనర్ దృష్టి సారించి, వార్డు కౌన్సిలర్లు అవమానాలకు గురికాకుండా చూడవల్సిన బాధ్యత కమీషనర్ చూడాలని చైర్మన్ ప్రశాంత్ వ్యవహారశైలిని మార్చుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర మంత్రుల దృష్టికి, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని స్వర్ణలత సమావేశంలో తేల్చిచెప్పారు.




## స్త్రీ అభివృద్ధే... దేశ అభివృద్ధి

### -- మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

స్త్రీ అభివృద్ధే... దేశ అభివృద్ధి అని కిట్స్ కార్యదర్శి, మాజీ శాసనసభ సభ్యుడు వి. సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉమెన్ ప్రొటెక్షన్ సెల్



విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పని చేస్తున్నారని అన్నారు. వైద్యులు, ఇంజనీర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మొదలగు వృత్తులు మాత్రమే కాకుండా సాంకేతిక శాస్త్రీయ రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. ఈ కాలంలో జరుగుతున్న ఇంజనీరింగ్ అడ్మిషన్లు, మెడికల్ కాలేజీ అడ్మిషన్లలో బాలికలు అధిక సంఖ్యలో ఎంపిక అవుతున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ కళాశాలలో చదువులో మాత్రమే కాకుండా బాలికలు అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, హ్యూమానిటీస్, సైన్స్ విభాగ అధిపతి, డాక్టర్ కె. మధులత, శిక్షణ అధికారిని డాక్టర్ కే. విజయ లక్ష్మి, కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య, కళాశాల రిజిస్టర్, డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి మెహిందీ పోటీలను నిర్వహించారు.

## నేటి నుండి ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

### -- డాక్టర్ రవీందర్ రెడ్డి

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్వహిస్తున్నట్లు సింగాపూర్ గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు 8వ విడత ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలి

### -- సిఐ టి. కరుణాకర్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

డ్రగ్స్ విషయంలో విద్యార్థులు దూరంగా ఉండాలని, జీవితంలో ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే ఎన్నో బాధలు అనుభవించాల్సి వస్తుందని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో ఆయన యాంటీ డ్రగ్ రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీటిని వాడటం ద్వారా ఎన్నో కుటుంబాలు నష్టపోయే టువంటి అవకాశం ఉందని అన్నారు. రోడ్డు భద్రత పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాహనాల పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని, ఎప్పుడు కూడా రోడ్డు నియమ, నిబంధనలను పాటించాలని కోరారు. ఇంతేకాక ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ ల విషయంలో విద్యార్థులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాళ్లకు దొరక్కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరళ, ఝాన్సీ రాణి, హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రదీప్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రజిత, వాలంటీర్లు పాల్గొన్నారు.



# సౌర విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రజలు ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో ఈ పథకానికి సంబంధించిన ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవడంతో పాటు కార్బన్ ఉద్గారాల నివారణకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం పది మంది లబ్ధిదారులు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ ప్యానల్స్ అమర్చుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 రూపాయల సబ్సిడీ అందిస్తుందని, దీనివల్ల నెలకు సుమారు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. మిగులు విద్యుత్ గ్రిడ్‌కు ఇచ్చి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎసఈ వి. గంగాధర్, డీఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు శంకర స్వామి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని మూలసాల జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు కడార్ల శంకర స్వామి జ్ఞాపకార్థం, వారి కుమారుడు, పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ తండ్రి గారు ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపారని, వారి స్ఫూర్తితోనే నేడు విద్యార్థులకు ఈ చిన్న కానుకను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్, ఉప సర్పంచ్ కేశవేని అశోక్, వార్డు సభ్యులు మిడిదొడ్డి వెంకటేష్, ఈర్ల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్, నాయకులు రొడ్డ రామ్మూర్తి, పులిపాక గోపాల్, జార్జి, మామిడి రాజేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు జయ, సి.ఏ. స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదానం పరమాత్మునికి చేసే సేవ

**-జిల్లా జడ్జి కుంచాల సునీత**

**-జిల్లా కోర్టులో అన్నదాన కార్యక్రమం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దానాలన్నింటిలోకి అన్నదానం అత్యంత పవిత్రమైనదని, ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం ద్వారా లభించే తృప్తి వెలకట్టలేనిది అని జిల్లా జడ్జి కుంచాల సునీత, సీనియర్ న్యాయవాది, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఉప్పు రాజన్న అన్నారు. పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా జడ్జి కుంచాల సునీత నిర్ణయం మేరకు ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఈ వారం ఉప్పు స్వరూప రాజన్న దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి కుంచాల సునీత ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహారం లేనిదే జీవకోటి మనుగడ సాధ్యం కాదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వాడికి పట్టెడన్నం పెడితే వచ్చే పుణ్యం ఎన్ని యజ్ఞాలు చేసినా రాదని మన పూర్వీకులు చెప్పిన మాటలను గుర్తు చేశారు. సుమారు 300 మందికి పైగా నిరుపేదలు, కక్షిదారులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డివిఎస్ మూర్తి, న్యాయవాదులు కోటగిరి వాసు, రెడ్డి నరసింహులు, బొంకూరి బాబ్జి, మల్లారెడ్డి, అమిరిశెట్టి కృష్ణ, అశోక్ తదితరులున్నారు.

# వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి 130 మంది గ్రామ వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఇట్టి శిక్షణలో గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు,గ్రామ వార్డు సభ్యుల విధులు,బాధ్యతలు గ్రామపంచాయతీ ప్రణాళికలు,జిపిడిపీ నిధులు,సద్వినియోగం,చట్టాలు ఆవశ్యకతలు, పంచాయతీరాజ్ చట్టాలు ఆవశ్యకత ,గ్రామ సుపరిపాలన, గ్రామసభల ఏర్పాట్లు, నిధుల వినియోగం,గ్రామపంచాయతీ ఆదాయ వనరులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ శేషయ్య సూరి,శిక్షకులు ఎడిపెల్లి సంతోష్,సింగిరెడ్డి మోహన్,తాళ్ల కిరణ్ కుమార్,అంజద్ పాషా, పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# నాణ్యతతో రహదారి నిర్మాణం చేయాలి

**8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, 7వ వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్**

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**మార్కండేయ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, 7వ వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ అన్నారు.ఎమ్మెల్యే మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులను వారు గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్లు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా బలమైన రహదారిని నిర్మించాలని వారు కోరారు.అలాగే సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి పనులు వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కూడా కాంట్రాక్టర్లకు తగిన సూచనలు చేస్తూ పనులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ, ఏఈ,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



# పసిపిల్లల కోసం కూలర్ ఏర్పాటు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



అంగన్వాడి పిల్లలతో రఘులక్ష్మీప్రసన్న

పసిపిల్లల సంక్షేమం పట్ల మమకారం చూపుతూ కాంపల్లి లక్ష్మీప్రసన్న రఘు ఆదర్శంగా నిలిచారు. 22వ డివిజన్‌లోని అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులు తీవ్ర వేడి తాపాన్ని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు చల్లని వాతావరణం కల్పించేందుకు స్వంతంగా ఒక కూలర్‌ను కొనుగోలు చేసి అందించారు. అదేవిధంగా అక్కడి చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సునీత కేంద్రంలో ఉన్న కొన్ని చిన్న చిన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందిస్తామని కాంపల్లి లక్ష్మీప్రసన్న రఘు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.ఆర్ టీం సభ్యులు సురేష్, సందీప్, ప్రవీణ్, పి.నవీన్, అరుణ్, అన్వేష్, సతీష్, శ్రీనివాస్, నవీన్, బూర్ల శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో



పరిశీలించి, ఎక్కడా పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితుల సమస్యలపై కలెక్టర్ స్పందించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీకి చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని పీడీ డీఆర్డీఓను ఆదేశించారు. భోజన్నపేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ ఇంటి నిర్మాణాన్ని కొందరు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేయగా, జిల్లా పంచాయతీ అధికారి విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తన ఇందిరమ్మ ఇంటి బిల్లు రావడంలో జాప్యం జరుగుతోందని కోరగా, ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని పీడీ హౌసింగ్‌ను ఆదేశించారు. ప్రజావాణిలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డికి ప్రొఫెసర్‌గా పదోన్నతి



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలం కొమిర గ్రామానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డికి ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలోని కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి ఎ. దేవసేన ఉత్తర్వులు జారీ చేసారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమి షనర్ కార్యాలయంలో నిర్వహించిన సెలెక్షన్ కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.డా. మల్లారెడ్డికి ప్రొఫెసర్ హోదా లభించడం పట్ల ఓదెల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కొమిర గ్రామ సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉపసర్పంచ్ మూల సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు ఇతర గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

చొప్పదండి వార్త

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మున్సిపల్ చైర్ పర్సన్**
**వడ్లూరి సరిత శ్రీనివాస్**

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లిజిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్




వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన లభిస్తుందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పాఠశాల స్థాయిలోనే రూపుదిద్దు కుంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరతారన్నారు. మండల విద్యాధికారి పి. మోహన్ మాట్లాడుతూ వివిధ రంగాలలో రాణించిన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని తద్వారా ఇన్స్పిరేషన్ పొంది వారి బాటలో నడుస్తూ విజయ తీరానికి చేరవచ్చున్నారు. హెచ్ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ సమయపాలనతో పాటు క్రమం తప్పకుండా శ్రమిస్తే నిర్ధారించుకున్న లక్ష్యాన్ని చేరుతారన్నారు. కార్యక్రమంలో వ కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్ మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయంలో శ్రీ ప్రగతి విద్యార్థుల ప్రత్యేక పూజలు

రామడుగు ప్రభాతవార్త:



రామడుగు మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ డైరెక్టర్లు అట్లా శ్రీనివాస్ రెడ్డి దూలం తిరుపతి గౌడ్ బేతి భూమయ్య కాసర్ల ఆనంద్ కుమార్ ఉప్పుల శ్రీనివాస్ కె రాజు ప్రిన్సిపల్ ముచ్చర్ల మునీందర్ రెడ్డి పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పెన్నుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు ఈ మేరకు శ్రీనివాసుల సేవా సంఘం ఆధ్వర్యంలో పెన్నుల పంపిణీ నిర్వహించారు విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గుర్తింపును తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసుల సేవసంఘం నాయకులు దండే శ్రీనివాస్ సిరిపురం శ్రీనివాస్ చేపూరి శ్రీనివాస్ పలువురు సభ్యులు పాల్గొన్నారు

## బ్లాంకెట్స్ వెండర్ అంబరిల్లాల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయ లో డైలీ వేజెస్ క్రింద పనిచేస్తున్న ఉద్యోగులకు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె బ్రహ్మానంద రెడ్డి వరంగల్ ఓరుగల్లు లయన్స్ క్లబ్ తరపున బ్లాంకెట్స్ వెండార్ అంబరిల్లా ను పంపిణీ చేశారు. చొప్పదండి పట్టణంలో వీధి గొడుగులను వరంగల్ ఓరుగల్లు లైన్స్ క్లబ్, అధ్యక్షులు లయన్ గోకా నాగేశ్వరరావు తల్లి కీర్తి శేషులు గోక లక్ష్మి జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. కొత్త బస్ స్టేషన్ బస్ స్టాండు సెంటర్ లో రోడ్డు ప్రక్కన ఎండలో కూర్చుని కూరగాయలు, పండ్లు, ఎండు చేపలు, ఎండలో వివిధ రకాల వస్తువులు అమ్ముకునే వారినిగుర్తించిగోక దంపతులు లయన్ గోక నాగేశ్వరరావు లయన్ గోక నీరజ తమ వంతు సహాయంగా ఓరుగల్లు వరంగల లయన్స్ క్లబ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోక నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె బ్రహ్మానంద రెడ్డి , ఫిజిక్స్ టీచర్ బి మహేందర్ , హాస్టల్ సూప రెండెంట్ కిషోర్, అవంతి టీచింగ్ ఫ్యాకల్టీ తుఫాన్ గ కంప్యూటర్ ఫ్యాకల్టీ జి.అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సమాజానికి సేవలందించడం ఎంతో అభినందనీయమన్నారు.




## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**

చొప్పదండి ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ అన్నారు ఈ మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారు స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం నుండి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వరకు పరిసరాలను శుభ్రపరిచి మాట్లాడారు పారిశుద్ధం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు అని అన్నారు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కనుమల్ల రాజశేఖర్ ఒలుగొత్తుల సురేష్ కొత్త సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్‌రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి జిట్ట మంగ కుమార్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని మెప్మా సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## సమాజంలో మహిళల పాత్ర ఉన్నతమైనది

మల్యాల /ప్రభాతవార్త

నేటి సమాజంలో మహిళల పాత్ర ఉన్నతమైనదని మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు అన్నారు, సోమవారం మండలంలోని నూక పల్లి ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు, సమాజంలో మహిళలు అనేక రంగాలలో రాణిస్తున్నారని అంతే గాకుండా, తల్లిగా, చెల్లిగా, అక్కగా ,ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు విద్యార్థి దశ నుండే నైతిక విలువలు, సాంప్రదాయాలు, సాంస్కృతి పట్ల ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు, ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను మెమెంటో లతో సత్కరించారు, కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత ఉపాధ్యాయులు జమీల్, నరసయ్య దేవదాసు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు,



## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన గుండేటి విజయ్ గత కొద్ది రోజుల కిందట హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబానికి ఆర్థిక చేతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు సామాజికవేత్త తుడి లచ్చన్న ఈ మేరకు చెప్పండి పట్టణంలోని మృతుని కుటుంబానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు పదివేల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో లవ కుమార్ తో పాటు పలువురు తుడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

రామడుగు ప్రభాతవార్త:

మండల పరిధిలోని షా నగర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు సామాజికవేత్త తుడి లచ్చన్న ఆలయ నిర్మాణానికి 20వేల నగదును విరాళంగా అందజేసి ఎల్లమ్మ తల్లి పై భక్తిని చాటుకున్నారు మరికొందరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు తుడి లచ్చన్నను ఈ సందర్భంగా పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో గౌడ సామాజిక వర్గం నాయకులు టిఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు



# మహిళా సాధికారత సాధించే వరకు ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**

మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, మహిళా సాధికారత సాధించే వరకు ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం ఆయన పర్యటించారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం, మారుపాక, చీర్లవంచ, గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమా చేశామని



వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని అన్నారు.

# భీమేశ్వర ఆలయంలో బంగారు బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తుడు

## - నిజాయితీతో తిరిగి అప్పగించిన స్వీపర్

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఒక భక్తుడు పోగొట్టుకున్న నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించి అందరి మన్ననలు పొందారు. వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. ఈ క్రమంలో ఆయనకు చెందిన 4 తులాల బంగారు బ్రాస్లెట్ ఆలయ ప్రాంగణంలో ఎక్కడో పడిపోయింది. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ స్వీపర్ దప్ప నాగమణికి ఆ బ్రాస్లెట్ కనిపించింది. ఏ మాత్రం ఆశపడకుండా, ఆమె వెంటనే ఆ విలువైన బ్రాస్లెట్‌ను ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు, అక్కడి పోలీసు



సిబ్బందికి అందజేసింది. తదనంతరం బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తుడు ఆందోళనతో తిరిగి రాగా, అధికారులు పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేసి, వివరాలు ధృవీకరించుకున్నాక సదరు భక్తుడికి దానిని అందజేశారు. తన విలువైన నగను తిరిగి పొందిన భక్తుడు సంతోషం వ్యక్తం చేశారు. నాగమణి ప్రదర్శించిన నిజాయితీకి ఆలయ ఈవో ఎల్.రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. ఈవో ఆదేశాల మేరకు పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ ఆమెను సన్మానించి, స్వామివారి, అమ్మవార్ల వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని బహుకరించి అభినందించారు.

# ఇళ్ల పట్టాల అక్రమాలను అరికట్టండి

## రి సర్వే చేసి అర్హులకు న్యాయం చేయండి

## జిల్లా కలెక్టర్‌కు కొలనూర్ గ్రామస్థుల ఫిర్యాదు



**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:** గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, రీ సర్వే చేయించి అర్హులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో కోనరా వుపేట మండలం కొలనూరు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల విషయంలో భారీ అక్రమాలు జరుగయని, 25 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కాలనీలో నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 150 చదరపు గజాల చొప్పున ఇళ్ల పట్టాలను మంజూరు చేసిందన్నారు. గ్రామంలోని అసలైన నిరుపేదలకు ఈ పట్టాలు అందకుండా, ఇతర గ్రామాల నుండి వలస వచ్చిన వారికి పట్టాలు ఇచ్చారన్నారు.వలస వచ్చిన వారు ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లను నిర్మించి, వాటిని ఇతరులకు అమ్ముకున్నారని ఆరోపించారు.ప్రభుత్వం కేటాయించిన 150 చదరపు గజాల స్థలానికి అదనంగా, కొంతమంది సుమారు 3 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేస్తున్నారన్నారు.విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని, అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందేలా చూడాలని వీరబోయిన తిరుపతి ,తుడి దేవేందర్ రావు, తాళ్ల పెల్లి శేఖర్, సుద్దాల చంద్రయ్య, వీరబోయిన దేవేందర్, వెన్నమనేని సాయి, పెద్ది పరుశరాములు జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కు విజ్ఞప్తి చేశారు.

# పంటను కాపాడుకునేందుకు రైతుల తిప్పలు

**రుద్రంగి ప్రభాత వార్త :**



భూగర్భ జాలాలు ఎండి పోవ డంతో బోర్లు, బావుల్లో నీరు అడుగంటి పోతు న్నాయి. పంటలను కాపాడు కునేందుకు రైతులు నాన్న తిప్పలు పడు తున్నారు. రు ద్రంగి మండల కేంద్రానికి చెందిన నేవూరి శ్రీనివాస్ కేజీ బీవీ పాఠశాప్రక్కన 20వేల రూపాయలకు 12 ఎకరాల భూమిని కౌలు తీసుకొని వ్యవసాయ చేస్తున్నాడు. అట్టి భూమిలో వరిపంట వేశాడు. భూగర్భజాలాలు లేక బాయిలోనీరు అందకపోవడంతో పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్ ద్వారా నీళ్లు తీసుకువచ్చి పొలానికి పెడుతున్నాడు. ఒక్కో ట్యాంకర్కు500రూపాయలు వచ్చించాల్సి వస్తుందని, పంటను కాపాడుకునేందుకు ఇప్పటి వరకు ట్యాంకర్ల నీరు పోసిన సరిపోతలేవన్నారు. భూగర్భజాలాలుఎండిపోవడంతో బాయిలలో నీరులేక ఎండుతున్న పొలాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో భూగర్భ జాలాలు అధికంగా ఉండటంతో 2 ఎకరాల్లో పంపండిందన్నాడు. పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సివస్తుందని, పరిస్థితి ఇలానే ఉంటే చాలా మంది రైతుల పొలాలుఎండిపోతాయి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు శ్రీనివాస్ కోరారు...

# విద్యుత్ ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

## చేయూతను అందజేసిన గ్రామస్తులు

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మంజుల శేఖర్ రజితల పూరి గుడిసె ప్రమాదవశాత్తు సోమవారం దగ్ధమైంది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం కావడంతో ఇంట్లో గల నిత్యవసర వస్తువులు కాలి బూడిద అయ్యాయి, విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం అధికారులకు సమాచారం అందివ్వడంతో సంఘటన స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ సందర్శించి తక్షణ సాయం కింద తన వంతుగా వెయ్యి రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు, అలాగే గ్రామ సర్పంచి కటకం మల్లేశం 25 కిలోల బియ్యాన్ని అందజేయగా ఉపసర్పంచి పల్లపు ఇసాక్ దుస్తులను అందజేశారు, అలాగే ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై పొక్కిలి బాబు నిత్యవసర వస్తువులను అందజేశారు, ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయిన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని సర్పంచి మల్లేశం విజ్ఞప్తి చేశారు, బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, రాజిరెడ్డి, ఎండి అజీమ్, లింగంపల్లి బాబు, కరుణాకర్ రెడ్డి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# పోషకాహారంతోనే గర్భిణుల, బాలింతల ఆరోగ్యం

## -సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**పోషకాహారంతోనే గర్భిణుల, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సర్పంచి భూక్య తిరుపతి నాయక్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయక నూతన కమిటీని 11 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్ అధ్యక్షత వహించి, కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఎంతో దోహదపడుతుందన్నారు. కేంద్రంలో పౌష్టికాహార పంపిణీ, గర్భిణుల, చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, అంగన్వాడీలో అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమన్నారు. ఈ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ, గోవిందరావుపేట తండ గ్రామంలోని ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ , సూపర్వైజర్ గంగ లక్ష్మి .అంగన్వాడీ ఉపాధ్యాయురాలు చీటీ వెంకటరమణాదేవి , గ్రామ ఉప సర్పంచ్ లౌడియా శ్రీనివాస్ . వార్డు సభ్యులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ మొదటి సాధారణ సమావేశం

## 22 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపిన పాలకవర్గ సభ్యులు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 16 అంశాలను మరియు టేబుల్ ఎజెండా 6 అంశాలను పాలకవర్గ సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించినట్లు తెలిపారు. ,ఈ సందర్భంగా కౌన్సిలర్ లు తమ వార్డులలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. కౌన్సిలర్లు మరియు అధికారుల సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని మున్సిపల్ చైర్మన్ రాజు అన్నారు.ఈ సమావేశంలో,వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో పాటు కౌన్సిలర్ లు , కమిషనర్ కే.సంపత్ కుమార్ , టి పి ఎస్ జి అభినవ్ , ఏ ఈ లు అనన్య , సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.సుకుమార్ ,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో 2వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజి బాబు అన్నప్రాసన చేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, జన్మదిన వేడుకలు, అక్షర బ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి కమిటీని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంటి పద్మ కమిటీ సభ్యులు పిల్లల తల్లులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక పరిపుష్టి కోసమే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు

### మంథని మున్సిపల్ లో రూ.8.46కోట్ల రుణాలు పంపిణీ

### కమ్యూనిటీ ఆర్గనైజర్ లావణ్య



**మంథని ప్రభాతవార్త:**మహిళలు ఆర్థికంగా బలోపేతం కావటానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని మంథని మున్సిపల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ( సిఒ) లావణ్య అన్నారు. సోమవారం ఆమె ఖిప్రభాతవార్త ఖి తో మాట్లాడారు మంథని మున్సిపల్ పరిధిలో 380 మహిళా గ్రూపులు ఉన్నాయని ఒక్కో గ్రూపులో పదిమంది చొప్పున 3,800 మంది మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రుణాల ద్వారా ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. ఈ గ్రూపులకు రుణాలు అందించడంతో పాటు వివిధ రకాల బెనిఫిట్స్ అందించడానికి 25 మంది మున్సిపల్ పరిధిలో ఆర్ పి లు పని చేస్తున్నారని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను మంథని మున్సిపల్ పరిధిలో రూ. 8.46కోట్ల రుణాలు 380 మహిళా గ్రూపులకు అందించినట్లు తెలిపారు. మహిళా గ్రూపుల ద్వారా బ్యాంకు లకు చెల్లించవలసిన రూ.4 కోట్ల బకాయిలు ఉండగా రూ. 3కోట్ల బకాయిలు వసూలు చేయటం జరిగిందన్నారు. ఇంకా రూ. 1కోటి రూపాయలు బకాయిలు వసూలు చేయాల్సి ఉందన్నారు. మహిళా గ్రూపులో ఉన్న మహిళకు ఎస్ ఎస్ బి వై పథకం కింద ప్రమాద బీమా రూ.10 లక్షలు, సాధారణ మరణం చెందితే రూ. 2 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇవి రుణాలు మంజూరు చేసే సమయంలో బ్యాంకుల్లో బీమా చేయించడం జరుగుతుందన్నారు. ఇది ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మహిళా గ్రూపుల్లో ఉన్నవారికి ధూప్ స్టిక్ ట్రైనింగ్ తో పాటు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారికి రుణ సౌకర్యం ఏర్పాటు చేసి స్వయం ఉపాధి పొందే విధంగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 20 గ్రూపులు ఎన్.పి కింద ఉన్నాయన్నారు. మహిళా గ్రూపుల్లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కొరకు ప్రతినెల ఆర్పీలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సెల్ హెల్ప్ గ్రూపు ద్వారా రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు

## లక్ష్మీ నగర్ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్ఆర్ సైట్ అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూర్ అయ్యాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. రూ.1.50 కోట్ల నిధులు మంజూర్ అయ్యాయి. లక్ష్మీ నగర్‌లో సీసీసిమెంట్ రోడ్డుల నిర్మాణానికి రూ.ఒక కోటి, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాకు మెరుగుపర్చేందుకు రూ.25 లక్షల నిధులను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మొదటి విడత లో భాగంగా మంజూరు చేశారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో డీ.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయడం జరిగింది. సింగరేణి యాజమాన్యం మెగా ఓపెన్ కాస్ట్ అనుమతుల కొరకు గత డిసెంబర్ 19వ తేదీన సెంటినర్ కాలనీ జేఎన్టీయూ కాలేజ్ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఈ ప్రాంతంలో లద్నాపూర్ ఆర్ఆర్ సైట్ కు జరిగిన అన్యాయంపై సవివరంగా వివరించారు. దీంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జనవరి 6వ తేదీన లక్ష్మీ నగర్ ప్లాట్లలో పర్యటించారు. సమస్య



తీవ్రంగా ఉందని గుర్తించి నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు, ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పృన్న మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని వార్త

## రైతులకు నానో ఎరువుల వాడకం, సాగు మెళకువలపై శిక్షణ



**ముత్తారం, ప్రభాతవార్త:** వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటీఎంఏ) ఆధ్వర్యంలో ముత్తారం రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నానో ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని వినియోగించే పద్ధతులపై రైతులకు వివరించారు. వరిలో మేలైన రకాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, నూనె గింజల సాగులో పాటించాల్సిన మెళకువలు, వాటి ద్వారా పొందే లాభాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. ఇంటి వద్దే కూరగాయల సాగు కోసం కిచెన్ గార్డెన్ నిర్వహణ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె రామగిరి సైంటిస్ట్ వినోద్ కుమార్, ఉద్యానవన అధికారి జ్యోతి, ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు, మండల వ్యవసాయ అధికారి జె. అనుష, విస్తరణాధికారులు శ్రీలేఖ, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### నాగారం సర్పంచ్ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి



**మంథని రూరల్ ప్రభాతవార్త :**మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల మహిళా ఉపాధ్యాయులను, పల్లె ధావఖాన డాక్టర్లని, సిబ్బందిని, అంగన్వాడి టీచర్లని, మహిళా సంఘాల సభ్యులను , విలేజ్ లెవెల్ మహిళా అధికారులందరినీ శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు నేడు అంతరిక్షంలోకి వెళ్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా రాణించాలి అన్నారు అదేవిధంగా అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు లేని ప్రపంచాన్ని చూడలేము


### కాంగ్రెస్ నాయకుడు ఆసంపల్లి వాసు

**మంథని ప్రభాతవార్త:**

మహిళలు లేని ప్ర పంచాన్ని చూడలేమని అమ్మదనానికి ప్రత్యేకగా నిలుస్తున్న మహిళలను నిత్యం గౌరవించుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆసంపల్లి వాసు అన్నారు.షార్ట్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, వారికి దక్కిన ఈ చిరు సత్కారం ఒక అద్భుత మన్నారు. అంతరిక్షంలోకి వెళ్తున్న ఈ తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా షార్ట్ ఫిలిమ్స్ ద్వారా మహిళల పాత్రను మరింత ఉన్నతంగా చూపెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపలువురు షార్ట్ ఫిలిం నటీనటులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

**రామగిరిప్రభాతవార్త:**



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే ఈ వర్క్ షాప్ లక్ష్యమని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి తిరుపతి అన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మంథని లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనరేటివ్ ఏఐ డాటా సైన్స్ వర్క్ షాప్ కు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. విష్ణు వర్ధన్ విడుదల చేశారు. ఈ వర్క్‌షాప్‌ను మార్చి 10, 11 మరియు 12 తేదీలలో జేఎన్టీయూ మంథని లో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, జనరేటివ్ ఏఐ మరియు డేటా సైన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగానికి చెందిన

## మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో మంథనిలో 5కే రన్



**మంథని ప్రభాతవార్త:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో 5కే రన్ నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా స్థానిక పాత పెట్రోల్ బంక్ నుంచి బస్ డిపో వరకు 5కే రన్ నిర్వహించారు. అనంతరం రెండవ వార్డు పరిధిలోని ఎరుకల గూడెంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి మురుగు కాలువలు శుభ్రం చేయించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ నూకల కమల్, మెప్మా సి ఓ లావణ్య, మెప్మా ఆర్.పి లు , కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో రామాయణం పరీక్ష పోటీలు

**మంథని రూరల్ ప్రభాతవార్త :**విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కాకతీయ హై స్కూల్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రామాయణం పైన పరీక్ష పోటీ నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్ మాట్లాడుతూ.ప్రతి స్కూల్ నుండి 3 నుండి 5.తరగతులకు 3 విజేతలను అదేవిధంగా 6,7 తరగతుల నుండి ముగ్గురు విజేతలను, . 8నుండి 10.తరగతుల కు ముగ్గురు



విజేతలకు విశ్వ హిందూపరిషత్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీ పరీక్షలో విజేతలకు ఈనెల 11న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణం లో మరొక రామాయణం పోటీ పరీక్ష పెట్టి ప్రథమ.ద్వితీయ.తృతీయ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు.కొత్త శ్రీనివాస్ గుప్తా. ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రావణ్.సత్సంగ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా .సహకర్యదర్శి.గుండా శ్రీనివాస్.ప్రచార ప్రముక తూర్పాటి రాము. ఉపాధ్యక్షులు.మెడగొని రాజమోళి గౌడ్.సబ్యులు. చింతకింది చరణ్,రావికంటి రేణుక తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**ధర్మపురి,ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు సంబంధించి రికార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఎక్స్పైర్ అయిన మందులను తొలగించాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరాన్ని పరిశీలించి, తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గోదావరి తీర ప్రాంతంలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని, పరిశుభ్రత పట్ల భక్తులకు అవగాహన





కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్,జిల్లా ఆస్పత్రి కోఆర్డినేషన్ అధికారి డా. రామకృష్ణ, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వరద కాలువ నుండి సాగునీరు

## విడుదల మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని నందగిరి, అయితపల్లి గ్రామాలకు సాగునీరు కోసం వరద కాలువ నుండి నీటిని ప్రజా ప్రతినిధులు సోమవారం విడుదల చేశారు.గత 15 రోజుల క్రితం నందగిరిలో పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని వరద కాలువ నుండి నీటిని పెంచి చెరువులోకి సాగునీరు ఇప్పించాలని ధర్మపురి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి రైతులు కోరగా ,స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి మోకా మీదికి అధికారులను పంపించి 300 ఎకరాలకు ఇబ్బంది పడుతున్న రైతుల పొలాలకు సరిపడా సాగు నీరుఇవ్వాలని సూచించగా అధికారులు వెంటనే వరద కాలువ నుండి చెరువులోకి నీరు వచ్చే విధంగా లింక్2 ద్వారా నీటిని ప్రవాహాన్ని ఎక్కువ చేశారు. నందగిరిలోని పెద్ద చెరువు అయితుపల్లి లోని చెరువు నిండి లింగాపూర్ వరకు నీరు పారు తుందని పంటలు పూర్తిగా పండేందుకు చెరువులు నింపించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. వరద కాలువ నుండి సాగునీరు ను సర్పంచ్ ధనియాల రజిత సురేష్ విడుదల చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య, పెగడపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపసర్పంచ్ శేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తౌటు లావణ్య గంగాధర్ , వార్డు సభ్యులు మారంపెల్లి భాస్కర్, మారంపల్లి శంకర్, నాయకులు పటేల్ సత్యానారాయణ రెడ్డి ,సుంకర రవి , చెవుల శేఖర్, గర్వాంద రమేష్ గౌడ్, మండల నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, కడారి తిరుపతి,ఐలేని వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు పోశెట్టి అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే దాసరి

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుద్దె పోశెట్టి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారువిషయం తెలుసుకున్న వెంటనే దాసరి మనోహర్ రెడ్డి పోశెట్టి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని తుది వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, బుద్ధి పోశెట్టి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన అంకితభావం గల నాయకుడని కొనియాడారు. వారి మరణం పార్టీకి గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు పోశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ తో పాటు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

**ప్రభాతవార్త కోనరావుపేట:**



నాణ్యమైన వైద్యం అందించడమే ప్రజాపాలన లక్ష్యం అని కొనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశీరాం అన్నారుప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించించుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందని, గ్రామస్థులు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సురేష్ కుమార్ వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ఉప సర్పంచ్ జింక రేవతి వార్డు సభ్యులు చింతల పరశురాములు జింక వెంకటి చౌటపల్లి సరళ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రత్యేక భవనం నిర్మాణం



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లాస్య ప్రణీత్ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది .గ్రామ మహిళల ఐక్యతను పెంపొందించడమే కాకుండా వారి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా మహిళా సంఘ భవనం నిర్మించాలని నిర్ణయించామని సర్పంచ్ లాస్య ప్రణీత్ తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామంలో మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ మల్లేశం, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ అంజయ్య.పాలకవర్గ సభ్యులు.మహిళా సంఘాల సిఏలు. మహిళలు సంఘల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నేడు ఎండపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు

**ఎండపల్లి ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గ్రామంలో మంగళవారం రోజున పశువుల వైద్యాధికారి పి శ్రీ ప్రియ ఆధ్వర్యంలో ఎండపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉదయం నుండి మొదలుకొని పశువులు ఎద్దులకు, గేదెలకు, లాగెలకు మరియు దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయబడును, కావున రైతులందరూ తమ పశువులను పశువుల ఆసుపత్రి వద్దకు తప్పకుండా తీసుకు రాగలరు, రైతులు వచ్చేటప్పుడు తమ ఆధార్ కార్డు, మరియు ఫోన్ (వీగిశి కోసం) తీసుకు రాగలరు. టీకాలు పశువుల ఆసుపత్రి వద్దనే వేయడం జరుగుతుంది.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్ సోమవారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదనలతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.12 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనంద్ కుమార్, సర్పంచులు ఒరుగల అరుణ శ్రీనివాస్, మోకానపల్లి గోపాల్, మేక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచులు శ్యాం సుందర్ రెడ్డి ,విష్ణు, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేదిక

**పెగడపల్లి, ప్రభాతవార్త:** నేడు పెగడపల్లి విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారిక వేదిక నిర్వహించనున్నట్లు ఏడిఈ వరుణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి, బతికపల్లి, గొల్లపల్లి, ఉప కేంద్రాల పరిధిలోని వినియోగదారులు సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ను కార్యాలయంలో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ . జగిత్యాల నియోజకవర్గంలో మొక్క జొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగిందని మొక్కజొన్న పంట కోత దశకు వచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా,దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరగా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.

# రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ మృతికి సంతాపం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పశు వైద్య పశుసంవర్ధక శాఖ తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ మల్లీశ్వరి హైదరాబాద్ సొంత గృహంలో మృతి చెందింది డ్యూటీ విధులలో ప్రతి ఒక్కరికి న్యాయబద్ధమైన సేవలందించి విధుల యందు నిబద్ధత పాటించి చిరు ఉద్యోగుల నుండి నుండి అధికారుల వరకు న్యాయమందించి అభివృద్ధికి ఎంతో దోహద పడింది ఆమె మరణం పశు వైద్య పశుసంవర్ధక శాఖకు తీరని లోటుగా నిలిచింది వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ జగిత్యాల జిల్లా తరఫున వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ఎస్.కె మన్నాన్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మారిశెట్టి శ్రీనివాస్ బాబు లైవ్ స్టాక్ అసిస్టెంట్ పులి ఉపేందర్ విశాల్ నరేష్ వెటర్నరీ అసిస్టెంట్ కొండల్ అఫ్రోజ్ ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం

◆ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంతంలో నంబర్ వన్ గా నిలవాలి

◆ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

◆ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో సక్సెస్ చేస్తాం

చిగురుమామిడి, సైదాపూర్, ప్రభాత వార్త :





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి సైదాపూర్ మండలాలను నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిరక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారులం అందరం సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల కోసం సమగ్ర ప్రణాళికలు ఏర్పాట్లు చేయాలి

◉ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలో 2027 సం.లో నిర్వహించనున్న పుష్కరాల నిర్వహణ కోసం సమగ్ర ప్రణాళికలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం చేపట్టాల్సిన భూసేకరణ, దేవాలయ అభివృద్ధి పనులపై ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తోపాటు వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాల సమయంలో క్షేత్రానికి లక్షలాదిమంది తరలివస్తారని, అందుకు అనుగుణంగా భక్తులకు సరిపడా సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అలాగే అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిరున లావణ్య, తహశీల్దార్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు

▶ప్రధాని మౌనంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆగ్రహం

గోదావరిఖని ,ప్రభాతవార్త:




దేశంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే పరిణామాలు జరుగుతున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ప్రజల తరఫున మాట్లాడే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.పార్లమెంట్ భవనం సమీపంలో ప్రతిపక్ష సభ్యులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్లమెంట్ మెట్ల వద్ద ఇతర కాంగ్రెస్ సభ్యులతో కలిసి కూర్చొని నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాన్ని మౌనం చేయడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశం ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన అనేక మంది భారతీయులు ప్రస్తుతం యుద్ధ పరిస్థితుల మధ్య ఇరుక్కుపోయిన వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. అలాంటి క్లిష్ట సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. అక్కడ ఉన్న భారతీయుల భద్రత కోసం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే భిన్నాభిప్రాయాలకు గౌరవం ఇవ్వడం అత్యంత అవసరమని వంశీకృష్ణ అన్నారు. ప్రతిపక్షాన్ని అణచివేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుందని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# నిరుద్యోగుల ఉపాధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

✹ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 6 రకాల స్వల్పకాలిక కోర్సులను స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు సోమవారం ప్రారంభించారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఐటీఐ కళాశాలలను పూర్తిగా నిరక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఐటీఐ అభివృద్ధి కోసం 1.75 లక్షల సీ.ఎస్.ఆర్ నిధులను కేటాయించామని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, యువత ఏటీసీ కోర్సులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, కౌన్సిలర్లు ములుగూరి కమల్, కొమ్ము సుధాకర్, సుధమల్ల అమ్రేష్, దొడ్డుపల్లి జగదీష్, కళాశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

– స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండా దీపంలో నూనె పోశారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

### అంగన్వాడి కేంద్రాల పట్ల నిరక్ష     య్లం వస్తే చర్యలు తప్పవు

### సర్పంచ్ రేండ్ల శారద

రామగిరి ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంతోనే పిల్లలకు శారీరక ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మూలవాగు అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో వారు పాల్గొని పిల్లలకు అన్నప్రసన చేయించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రం వంటశాలను పరిశీలించి వంటలను రుచి చూశారు. అంగన్ వాడి కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కోరారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, అంగన్వాడీ కేంద్రాల పట్ల నిర్వాహకులు నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారుఅన్నారు. అనంతరం బాలామృతం పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ అంగన్‌వాడి టీచర్స్ రజిత, రమ, ఏఎన్‌ఎంలుడి. తార, పి. తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ ఆలస్యం వల్ల రోడ్డున పడిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి-3 ఏరియాలో పనిచేస్తున్న ఎస్వీఎస్ ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్ కాల పరిమితి ఫిబ్రవరి 28 తో ముగిసింది. టెండర్ గడువు ముగిసిన అనంతరం కొత్త టెండర్ పిలవాల్సి ఉండగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆర్జీ-3 ఎస్ఎస్‌వో శబ్రుద్దీన్ కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా సింగరేణిని నమ్ముకొని పని చేస్తున్న 36 మంది ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులు టెండర్ ఆలస్యం కారణంగా ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. త్వరితగతిన కొత్త టెండర్ పిలిచి తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సెక్యూరిటీ గార్డులు కోరారు. ఈ విషయమై ఐఎన్టియుసి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరఫున సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్, రీజియన్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, ఆర్జీ-3 ఇంచార్జ్ మబ్బు శంకర్ సంబంధిత అధికారులను కోరారు.

## పారిశుద్ధం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన కల్పించాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్

రామగిరి ప్రభాతవార్త

గ్రామాలలో పారిశుద్ధం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన కల్పించాలని రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్ అన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా (99 ట్రిట్రి యాక్షన్ ప్లాన్ )రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు పన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం వారు సందర్శించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న రోజువారీ కార్యక్రమాలకు సంభందించి పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిసరాలనుపరిశుభ్రముగాఉంచుకోవాలని పెండింగ్ ఫైల్ లను క్లియర్ చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహనా కల్పించాలని విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీఓ సమ్మిరెడ్డి, సూపర్నిటెండెంట్. దేవరకొండ ఉమేష్ తో పాటు ఆయా గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

## సింగరేణి కార్మికుని కూతురు సివిల్స్ ర్యాంకు సాధించడం హర్షనీయం

### సివిల్స్ ర్యాంకర్‌కు అభినందనలు తెలిపిన జీఎంలు

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం ఆర్ జి 3 ఓ సి పి1 లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుడెల్లి రాజేశం అనే సింగరేణి కార్మికుని కూతురు గుడెల్లి సృజన ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అఖిలభారత స్థాయిలో 55వ ర్యాంకును సాధించడం హర్షనీయమని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అభినందనలు తెలియజేశారు. సోమవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం రాణి లను జిఎంలు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చా నీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సింగరేణి ఉద్యోగి కూతురు సివిల్స్ లో ర్యాంక్ సాధించడం చాల సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలనిఆకాంక్షి ంచారు. అలాగే నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తదుపరి సృజన తల్లిదండ్రులకు కార్పోరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్ అండ్ పియం) కవిత నాయుడు వారికి ఫోన్ చేసి అభినందలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.వి.సత్య నారాయణ, సుదర్శనం, సి.జె.సురేఖ, ఐలయ్య తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వెంకట్రావ్ పల్లె, కేకే నగర్, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలిపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ సహకారంతో, సోమవారం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఫౌండర్ వెంకటస్వామి పటేల్ ఆదేశాల మేరకు, ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, కుక్క హరిప్రసాద్ చేతుల మీదుగా దాదాపు ఆరు వేల రూపాయల బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఫౌండర్ వెంకటస్వామి పటేల్ కు పాఠశాల యజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపగా ఫౌండేషన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు ఏ. కొమురయ్య, వార్డ్ కౌన్సిలర్ బుర్ర శశికళముత్యాలు గౌడ్, స్కూల్ చైర్మన్ మున్ని మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన చిన్నోజి రమేశ్-జ్యోస్న దంపతుల కుమారుడు పవన్ తేజ (10) బావిలో పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పరామర్శించారు . ఆమె వెంట మండల అధ్యక్షుడు తేలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు తీళిళీ నాయకులు జగన్ మదన్ సుంకం రమేష్ బండెల రమేష్ కొమురయ్య గిరీష్ వంశీ బాబు తదితరులు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్‌పై అవగాహన కార్యక్రమం

రామగిరి ప్రభాతవార్త:



ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమము సోమవారం జియం కార్యలయం లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్, తెలంగాణ, ఆంద్రప్రదేశ్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి , గౌరవ అతిథులు గా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మంచిర్యాల, రామగుండం, యం.డి.యూసప్ చౌటుపల్లి, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొన్నారు. ముందుగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి నీ సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం వివిధ గనుల, విభాగాల అధికారులకు, సంక్షేమ అధికారులకు, కాంట్రాక్టర్లకు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్ రీజియన్ శ్రీ బిస్వ భూషణ్ ప్రుస్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న 29 చట్టాలను కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ గా 21 నవంబర్ నుండి మార్చడం జరిగినదని, దీని అమలు పై అవగాహన కార్యక్రమం ద్వారా అందరికీ ఉపయోగకరమైన మార్గదర్శకాలు లభిస్తాయని కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త లేబర్ కోడ్స్ సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, విభాగధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల పరీక్షల కొరకు విషయ నిపుణులతో జగిత్యాల విద్యాశాఖ" ఫోన్ ఇన్ ప్రోగ్రాం"

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మార్చి 14 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షలలో విద్యార్థులకు ఆయా విషయాలపై ఉన్న సందేహాల నివృత్తికై జగిత్యాల జిల్లా విద్యాశాఖ విషయ నిపుణులతో ప్రత్యేక పోన్ ఇన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. దీని గురించి జిల్లా విద్యాశాఖ అధికారి రాము సోమవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ గత సంవత్సరం నిర్వహించిన మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పోన్ ఇన్ ప్రోగ్రాం ప్రోగ్రాంను విద్యార్థులంతా వినియోగించుకోవాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని ఎస్ఎస్సి లో ఉత్తమ మార్కులు సాధించాలని తెలిపినారు. పోన్ ఇన్ ప్రోగ్రాం కింద తెలిపిన ప్రకారం విషయ నిపుణుల ఫోన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి .వీటిని సంప్రదించవలసిన సమయము తేదీ 133 2026 నుండి 13 4 26 వరకు సమయము ఉదయం 9:15 నిమిషాల నుండి 4:15 నిమిషాల వరకు అందుబాటులో ఉంటారు.

## పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అకాడమిక్ ఇయర్లో కచ్చితంగా భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆ పై చదువులలో ప్రత్యేకంగా పాఠ్యాంశాలలో చర్చాలని చేపట్టిన పాఠ్యాంశాలలో రాజ్యాంగం రథయాత్ర కార్యక్రమం జగిత్యాల జిల్లాకు చేరుకున్నది ఈ జిల్లాలో స్వామి అంజన్న లక్ష్మణ్ గారు మమ్మల్ని ఆహ్వానించి మా పోరాటంలో వారు కూడా సంపూర్ణంగా పాల్గొంటున్నందుకు హృదయపూర్వకంగా వారికి జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మరియు విశ్వజన కళామండలి సంపూర్ణంగా వారి అభినందిస్తున్నది ఈ కార్యక్రమంలో జై భీమ్ మహాసేన తెలంగాణ రాష్ట్ర విభాగం అధ్యక్షురాలు ఎస్తేరు రాణి సలహాదారులు వైఫ్ అలెగ్జాండర్ ప్రభు బాలస్వామి యాదక్క లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతున్నది



## మహిళా శక్తి తో మహిళల ప్రగతి

జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహిళా శక్తి కార్యక్రమాలతో మహిళలు ఆర్థికగా ఎదిగి వారి కుటుంబాలకు బాసటగా ఉంటు ఆదర్శగా నిలుస్తున్నారని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక వి.కే.బీ. ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా అదనపు ప్రాజెక్టు ఆడుకారిణి పి. సునీత మాట్లాడుతు మహిళా లేనిదే ఈ సృష్టి లేదని, ఈ సృష్టికి మూలం మహిళ అని, ఇటు ఇంటి బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఉద్యోగిణిగా,రాజకీయ నాయకురాలుగా ఇలా విభిన్న రంగాల్లో మహిళలు రానిస్తూ మహిళా శక్తి ని చాటతున్నారని అన్నారు.జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన మాట్లాడుతు మహిళాలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని,సమస్యలకు భయపడవద్దని, సమాజం లో దైర్యంగా ఉంటేనే మహిళలకు సరియైన గౌరవం లభిస్తుందని అన్నారు.ఈ సందర్బంగా జిల్లా లోని అన్ని మండలాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఎపియం లను, సి. సిలను, యం. ఎస్. సి. సిలను,జిల్లా కార్యాలయ సిబ్బంది ని,శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్స్ ని, మండల సమాఖ్య అకౌంటెంట్లను, ఆపరేటర్లను, ఆఫీస్ అసిస్టెంట్ లను,మండల సమాఖ్య అధ్యక్షురాళ్లను శాలువా, జ్ఞపీకలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతకు ముందు కేకు కోసి వేడుకలను చేయడం జరిగింది.జిల్లా సమాఖ్య కార్యదర్శి యన్.ఆమనీ,కోశాధికారి సి.హెచ్.హరిఎపియం లు త్రివేణి, విమోచన,చంద్రకళ, సమత, ప్రమీల,సి.సి. లు పద్మ, మరియా పలువురు మహిళ సిబ్బంది, యం. ఎస్. అధ్యక్షురాళ్ల తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డేను కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

టియుజెఎసి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మార్వాడి సుదర్శన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను సోమవారం రాష్ట్ర జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్వాడి సుదర్శన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రేపు జరగబోయే మిలియన్ మార్చ్ కు ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, ఆత్మగౌరవం నీళ్ళు నిధులు నియామకాలు,స్వయంపాలన కోసం జరిగిన సుదీర్ఘ తెలంగాణ ఉద్యమ చరిత్రలో తెలంగాణ మిలియన్ మార్చ్ ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు ప్రపంచ చరిత్రలో అది చెరగని అధ్యాయం పది మార్చి 2011లో జరిగిన మిలియన్ మార్చ్ తెలంగాణమట్టి మనుషులకుగుండెచప్పుడు ప్రపంచానికి వినిపించింద ని అన్నారు సీమాంధ్ర దోపిడీ పాలనపై దండెత్తిన తెలంగాణ ప్రజలు ఆధిపత్య ఆంధ్ర సర్కార్ గుండెల్లో రైలు పరిగెచిందన్నారు ఇప్పటికైనాఉద్యమకారులకు సమస్యల పట్ల కాలయాపన చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారులతో చట్టబద్ధమైన కమిటీ ఏర్పరిచి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అమరుల కుటుంబాలను ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణం 25 వేల గౌరవ మృతి జీవనోపాధి గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు జారీచేయాలని 100 ఎకరాల్లో అమరవీరుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు రేపు హైదరాబాదులో గన్ పార్క్ వద్ద జరగబోయే మార్చిన విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఉద్యమకారులను కోరారు ఈ కార్యక్రమంలో టి యు జె ఏ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మార్వాడి సుదర్శన్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేక్ చాంద్ పాషా, దళిత లిబరేషన్ ఫ్రంట్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేష్ ప్రవీణ్, న్యాయవాదులు క్యాసజైపాల్ రెడ్డి, గుండేటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవి కట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు



## బుద్దే పోశెట్టి మరణంలోనూ నలుగురికి పునర్జన్మ

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్ర నివాసులైన బుద్దె పోశెట్టి యాక్సిడెంట్ లో బ్రెయిన్ డెడ్ ఐ మరణించగాఅవయవ దానం చేసి నల్గురికి పునర్జన్మ ప్రసాదించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపిన జీవన్ దాన్ అధికారులు, మాజీసర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బుద్దె పోశెట్టి కి బైక్ యాక్సిడెంట్ జరగదా హైదరాబాద్ ఆసుపత్రిలో బ్రెయిన్ డెత్ కాగా దొమ్మటి పోశెట్టి,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అవయవ దానంపై అవగాహన కల్పించగాగుండెనిండా బాధ నిండి ఉన్నా సమాజహితం కోరి రెండు మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు నాలుగు అవయవాలు దానం చేసి నల్గురి బాధితులకు పునర్జన్మ ప్రసాదించిన భార్య రమ, కుమారులు కోడండ్లు రాకేష్ దివ్య, కార్తీక్ శిరీష కూతురు అల్లుడు పావని సంతోష్, మనుమలు మనుమర్నాడ్లు మన్విత్, ఆద్య, రక్షి త్, ధ్రువ,విరాట్, దొమ్మటి పోశెట్టి లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మాజీ జెడ్పిటిసి సభ్యులు గంట రాములు యాదవ్, ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రాజేంద్ర ప్రసాద్, క్యాతం మల్లేశం, కొంద్ర.వేణు.అల్లం సతీష్. యాతం వెంకటేశ్వర్లు మెర్గు సారంగం.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమోళి అభినందనలు ధన్యవాదాలు తెల్పడం జరిగింది.

## లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

జడ్పీ సీఈవో నరేందర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను మండలంలో పక్కాగా అమలు చేయాలని జడ్పీ సీఈవో నరేందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం బ్రాహ్మణపల్లి రైతు వేదికలో ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, పన్నుల వసూలు మరియు అభివృద్ధి పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రతతో పాటు, ఇళ్ల వద్ద 100 శాతం తడిపొడి చెత్త సేకరణ జరిగేలా చూడాలన్నారు. మురుగు కాలువల పూడికతీత, బ్లీచింగ్ చల్లడం, ఓవర్ హెడ్ ట్యాంకుల క్లోరినేషన్ మరియు దోమల నివారణకు ఫాగింగ్ చేయించి గ్రామాలను 'ఆరోగ్య గ్రామాలు'గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించేలా చూడాలని సీఈవో పేర్కొన్నారు. అలాగే వీధి కుక్కల సర్వే, టీకాలు, చెరువుల శుభ్రత మరియు నర్సరీ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పనిలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసి, సర్పంచులందరినీ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వరరావు, ఏపీఓ రమేష్ బాబు, ఎంపీఓ రవి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాం

– మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:

పట్టణ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 16అంశాలకు సంబంధించిన బిల్లు సభ్యుల సహకారంతో ఆమోదం పొందింది. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విలీన వార్డులలో అభివృద్ధి పనులపై అదేవిధంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత 2 సంవత్సరాలుగా మున్సిపల్‌లోని అన్ని వార్డులలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ శేఖర్, పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లపై దృష్టి పెట్టండి

అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పన్నులను వంద శాతం వసూలు చేసేలా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరికొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో పన్ను వసూళ్లు జరగకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు అదనపు సమయం పని చేసి పన్ను వసూళ్ల శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

చందుర్తి ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, పిల్లల ఎదుగుదలలో తల్లుల పాత్ర వెలకట్టలేనిదని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అమ్మ ఆశీర్వాసనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఖిఅమ్మ ఆశీర్వచనంఖి పేరుతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కన్నతల్లులకు పాదపూజ చేసి, వారి పాదాలకు నమస్కరించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ:"పిల్లల ఎదుగుదలలో, చదువులో తల్లి పాత్ర వెలకట్టలేనిది. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, కన్నతల్లి దీవెనలతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. అనంతరం తల్లుల చేతుల మీదుగా హాల్ టికెట్లు అందుకోవడం తమకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగ నర్సయ్య, వేణుగోపాల్, కనకయ్య, సావిత్రి, జ్యోతి రాణి, సరోజ, పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తాం

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్

చందుర్తి ప్రభాతవార్త

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని యువజన కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ ( లడ్డు) అన్నారు, సోమవారం మండలంలో సనుగుల, నర్సింగాపూర్, మర్రిగడ్డ, లింగంపేట తదితర గ్రామాలలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని న్యాత నవీన్ (లడ్డు) పంపిణీ చేశారు,ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలకు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవలన్నారు , గ్రామాలలో పాఠశాల సంబంధించిన సమస్యలను అవసరాలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు దూది మనిషా శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, అజయ్ రెడ్డి, మధు గౌడ్, జవ్వాజి నాగరాజు, స్వామి, అశోక్, జాన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ దుకాణము ప్రారంభం



ముస్తాబాద్ ప్రభాత వార్త:

గత కొన్ని సంవత్సరాల నుండి ఆవునూర్, రామలక్ష్మణ పల్లె రెండు గ్రామాలకు కలిపి ఒకే రేషన్ దుకాణం అవూనూర్ లో వుండేది. రామలక్ష్మణపల్లె గ్రామస్తులు 2 కిలోమీటరు ల దూరం లో ఉన్న ఆవునూర్ వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకొచ్చేవారు, ఇప్పుడు ఆ సమస్య నుండి పల్లె ప్రజలు బయట పడ్డారు. అధికారులు, పార్టీ నాయకుల సహకారముతో సోమవారం రోజున రామలక్ష్మణ పల్లె సర్పంచు కోటగిరి ఎల్లవ్వ ఆధ్వర్యములో నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ఆవూనూర్ సర్పంచ్ నక్కదాసరి రవి, రామలక్ష్మణ పల్లె ఉప సర్పంచ్ పాకరామస్వామి, అవునూర్ ఉప సర్పంచ్ నక్కలరాజు, డీలర్ సరస్వతి, సౌల్ల క్రాంతి, మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, బోయిన స్రవంతి, అనిల్, రమణ, బాబు, రత్నకుమారి, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్ధోగ మహోత్సవానికి కేటీఆర్ కు ఆహ్వానం..



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఈ నెల 17,18 తేదీల్లో జరిగే ఎల్లమ్మ సిద్ధోగ జాతర మహోత్సవానికి హాజరుకావాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు సిద్ధోగ మహోత్సవ ఆహ్వాన పత్రికను గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ సిద్ధోగానికి హాజరవుతానని కేటీఆర్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు.



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ మాజీ ఉప సర్పంచ్ అల్వాల సాయిరాం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు నాయకులు, గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపేతానికి కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పుర్మణి రాజశేఖర్ రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని గ్రామైక్య మహిళా సంఘ భవనం వద్ద మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొడిసెల అనిల్, పసుపుల ప్రవీణ్ కుమార్, గొడిసెల పావని దేవరాజ్, గుడిసెల శ్రీకాంత్, సజ్జనం ప్రశాంత్, గొడిశల భవాని నవీన్, గొడిసెల రమ్య రాజు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫాల్టర్ మిల్లర్లకు విధించిన పెనాల్టీ వడ్డీని మాఫీ చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన పెనాల్టీ , వడ్డీని మాఫీ చేసి 4 వాయిదాలలో బియ్యం పెట్టి సివిల్ సప్లై బాకీ తీర్చుటకు అవకాశం కల్పించాలని జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ నాగరాజు అన్నారు. డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన పెనాల్టీని మాఫీ చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉండే రైసు మిల్లు వ్యవస్థ ప్రభుత్వ భాగస్వామిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడిచే రైస్ మిల్ ఇండస్ట్రీస్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల ఊబిలో నడుస్తున్నది అన్నారు . డిఫాల్టర్ మిల్లర్లకు ప్రభుత్వ నిబంధనలను తొలగించి నాలుగు వాయిదాలపద్ధతిలలో బియ్యం పెట్టి సివిల్ సప్లై బాకీ ని తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు . గత రెండు రోజుల క్రితం కరీంనగర్ జిల్లాలోని డిఫాల్ట్ రైస్ మిల్లర్ తణుకు స్వప్న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని అన్నారు, అదే పరిస్థితి డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలతో రైస్ మిల్లర్లు నష్టాల ఊబిలోకి వెళ్తున్నారని తెలిపారు. అధిక విద్యుత్ చార్జీలు, ధాన్యం ఇచ్చినంత త్వరగా బియ్యం తీసుకోకపోవడం, దాన్యం తరుగు అవడం, డామేజ్ అవ్వడం, ధాన్యంలో నాణ్యత లేక అధిక నూకలు కావడం ఇలా అనేక కారణాల చేత రైస్ మిల్ ఇండస్ట్రీ నష్టాల బాటలో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రా రైస్ మిల్ ఇండస్ట్రీని కాపాడాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీకాంత్, నారాయణ, భాస్కర్, చేపూరి నాగరాజు, బండ శ్రీనివాస్, అనంతుల శ్రీనివాస్, రా రైస్ మిల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## రేపాకలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రేపాక అంగన్ వాడి కేంద్రములో సోమవారం ఆరోగ్య లక్ష్మి ్మ కమిటి ఏర్పాటు చేశారు. ఆధ్యక్షులుగా సర్పంచ్ కాత మల్లేశం , కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ మీసాల హంసలీల, సభ్యులు గా వివో అధ్యక్షురాలు రొండ్ల స్వరూప, కార్యదర్శి ప్రవీణ్, ఆశ కార్యకర్త ఎం పద్మ , రిటైర్డ్ ఉద్యోగి యాగండ్ల సత్తయ్య, శ్రావణి, మొగిలోజు ప్రసన్న, ఏట్ల రేవతి, ఏట్ల రమ్య, అర్చనలను ఎన్నుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం ఆవునూరు, తుర్కాపల్లె, రామలక్ష్మణపల్లె గ్రామాలకు చెందిన వివిధ కూల సంఘాల అధ్యక్షులు, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, మైనార్టీలు భారీ సంఖ్యలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సమక్షంలో గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య, జనగామశరత్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏనుగు విజయ రామారావు, పొన్నాల పద్మరెడ్డి, జవ్వాజి బాలకిషన్, కోటగిరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం

ముస్తాబాద్ ప్రభాత వార్త

:ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలమేరకు ముస్తాబాద్ మండలం పరిధిలో పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అఫీజా ఆధ్వర్యములో బుధవారం రోజున నిర్వహించబడే మెగాఆరోగ్య శిబిరానికి జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పేడియాట్రిక్, ఆర్థోపెడిక్, డెంటల్, అప్తామలజీ, డాక్టర్ల వైద్య బృందంచే ప్రత్యేక చికిత్సలు అందించబడును, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆఫీజా అన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని వెల్జీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవీన్ కుమార్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కీ.శే. బొల్లారం బాలయ్య జ్ఞాపకార్థం బొల్లారం ప్రసన్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామిరెడ్డి, కమిటీ చైర్మన్ ఓరెం రూపశ్రీ, ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, రాజిరెడ్డి, అనురాధ, అన్నపూర్ణ, అరుణ, వార్డు సభ్యులు బొల్లారం ప్రసన్నకుమార్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

పెద్దవూర మార్చి 9 ప్రభాతవార్త

ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. వేసవి సమీపిస్తున్నందున ప్రజలు తాగునీటిని వృధా చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు కట్టబోయిన నరేష్, ఆడెపు సైదులు, బాలు కమ్మి నాయకులు జటావత్ పంతు నాయక్, రమేష్ , చిన్న పాక రమేష్ , గొర్ల మహేష్ యాదవ్, చందు, జైహింద్, తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

### ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*




ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉందని,



గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామానికి ఆరోగ్య సేవలు సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లి-శిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు,వ్యాధుల నియంత్రణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, వీవో ఎన్‌సీడీ ఉమశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజగోపాల్, చంద్రశేఖర్,సూపరింటెండెంట్లు, పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ చేస్తున్న అక్రమాలపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు గ్రామస్తుడు ఫిర్యాదు చేపట్టాడు. బాధితుడు జంగం అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ గత కొంతకాలంగా గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్ద లేబర్ కార్డు పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నాడని, అలాగే ఉపాధి హామీ కూలికి పనికి వెళ్లకున్న అటెండెన్స్ వేసి వచ్చిన రూపాయలను ఇద్దరు సమానంగా పంచుకుంటున్నారు. ఉపాధి హామీ కూలీలను తన సొంత పనులకు ఫీల్డ్ అసిస్టెంట్ ఉపయోగించుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద ప్రజల వద్ద నుండి అక్రమంగా దోచుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల పేర్కొన్నట్లు జంగం



## లక్ష్మీనరసింహ స్వామి హుండీ లెక్కింపు పూర్తి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. దీంతో ఆలయ హుండీల లెక్కింపు!!ఈఓ నాగుల అనిల్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ సమక్షంలో జరిగింది. గత 8 రోజులుగా!! స్వామి వారికి భక్తులు సమర్పించిన కట్నకానులకు సంబంధించిన హుండీలను తెరిచి లెక్కించగా రూ.17లక్షల 62వేల523 తో పాటు!! బంగారం, వెండి లభించినట్లు వివరించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో!! భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని!! బండారిపల్లి లక్ష్మణ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. దేవాలయాన్ని గతం కంటే అభివృద్ధి చేశామని ... భవిష్యత్తులో కూడా చేస్తామని.. దీంతో ప్రభుత్వానికి ఆదాయం మరింత వస్తుందని ఆయన పేర్కొన్నారు.!! కార్యక్రమంలో సర్పంచ్ జింక మారుతి, కరీంనగర్ డివిజన్ ఇన్ స్పెక్టర్ పి. సత్యనారాయణ,!! డైరెక్టర్లు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీరాజం, జింక శ్రీనివాస్,కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మీ నరసయ్యలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం విజయవంతం..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖప్రజా పాలన ప్రగతి



నివేదికఖ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని కమలాపూర్ సర్పంచ్ సతీష్ రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. వరంగల్ ఎం.జి.ఎం ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 170 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఓ, డాక్టర్ ప్రదీప్ రెడ్డి సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఇటువంటి శిబిరాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో పి.హెచ్.సి డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం



## గూడూరులో అట్టహాసంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం.

### ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి ఎంపీపీ చేతన్ రెడ్డి..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

గూడూరు గ్రామంలో అటహాసంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎంపీ ఓ చేతన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, కార్యదర్శి చైతన్య, పాలకవర్గం, సిబ్బంది పాల్గొని, గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.ప్రధాన



రహదారులను శుభ్రపరచి చెత్తను కూర్చి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు పంపించారు. గూడూరు ప్రధాన రహదారి పై ఉన్న మట్టి కుప్పలు, ఇసుక కాంక్రీట్ వంటి వాటిని దోజర్ల సహాయంతో నెట్టించి రోడ్డును విశాలంగా శుభ్రపరచారు.ఈ సందర్భంగా ఎంపి వో చేతన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఇంటి నుండి వ్యర్థ పదార్థాలను సంచులలో పోగు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులోనే వేయాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర వస్తువులను సంచులలో వేసి వాటిని గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో వేయాలని కోరారు.లేనియెడల చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి షాపు యజమానులతో ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, లేని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని షాపు యజమానులకు హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు, పిల్లల రాజు, కన్నూరి శృతి వేణు, భయగాని సుమంత్, నదునూరి శివ, బండి నాగరాజు, కుమ్మరి ప్రసాద్, గాజుల మోనిక, బండి సుజాత నవీన్, మరియు గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలపై పోలీసుల చర్యలు..

### క్రికెట్ బెట్టింగ్ యాప్ 65 వేల రూపాయల క్యాష్, సెల్ ఫోన్ సీజ్..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

సోమవారం సాయంత్రం కమలాపూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ బృందం వారు కలిసి నమ్మకమైన సమాచారంతో కమలాపూర్ మండలం లోని ఉప్పల్ గ్రామంలో మోటం సాంబశివ తండ్రి జంపయ్య (36) అనే వ్యక్తి అక్రమంగా చట్టవ్యతిరేకమైనటువంటి (ఏసి2 కింగ్ బ్యాటింగ్ ఆప్) క్రికెట్ బెట్టింగ్ యాప్ లు వాడి డబ్బులు సంపాదిస్తున్నాడని సమాచారంతో రైడ్ చేశారు.ఇట్టి రైడ్ సమయంలో అతని దగ్గర 65 వేల రూపాయల క్యాష్, ఒక మొబైల్ ఫోను దొరకడం జరిగింది. సాంబశివ పై కేసు నమోదు చేసి 65 వేల రూపాయలు, సెల్ ఫోన్, సీజ్ చేసినట్లు సిఐ నవీన్ తెలిపారు. ఈ చర్యలతో కమలాపూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ బృందం వారు అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే, ప్రజలకు కూడా ఈ విషయంలో సహకారం అందిస్తారని, ఎవరైనా అక్రమ కార్యకలాపాలలో పాల్గొంటే వారిపై చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## గ్రామైక్య సంఘ భవనానికి భూమి పూజ.

*వీణవంక,ప్రభాత వార్త:*

వీణ వంక మండలకేంద్రములో నీ వెలుగుబాట గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరీ కావడంతో సోమవారం ఆ భవన నిర్మాణానికి భూమి పూజ ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ లు హాజరై భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తాళ్ళపెల్లి మహేష్, ఎ పి ఎం సుధాకర్,పంచాయితీ రాజు ఎ ఈ లోహిత్ రెడ్డి,ఐకేపీ సిబ్బంది,మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సమాజ సేవలోఅల్లు అర్జున్ ఫ్యాన్స్ ముందుండాలి

### ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు తమ్మనవేని అంజి యాదవ్..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

సమాజ సేవలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ముందుండాలని రాష్ట్ర అధ్యక్షుడు తమ్మన వేని అంజి యాదవ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఉమ్మడి జిల్లా కమిటీలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అంటే ఫ్యాన్స్ కు మాత్రమే పరిమితం కాకుండా సమాజ సేవలోనూ ముందుండాలని సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులను నియమించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా గువ్వ సంతోష్, వరంగల్ అధ్యక్షుడిగా అచ్చుకట్ల రమేష్, నిజామాబాద్ అధ్యక్షుడిగా బదావత్ సరేందర్, ఖమ్మం అధ్యక్షుడిగా ఎస్ కే సైదులు, ఆదిలాబాద్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ నియమితులవ్వగా, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయా జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షుడిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

